# ఆంధ్ర అక్షర

www.andraakshara.com

అవినీతిపై అక్షర అస్త్రం

ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | పేజీలు: 8+8 | వెల : రూ. 5.00 | సంపుటి : 19 సంచిక : 12736 | ఉత్తరాయణం, వసంత రుతువు, చైత్రమాసం, బహుళ అష్టమి తిథి, త్రయోదశి మ. 12.48, ఉత్తర ఆషాడ నక్షత్రం, వ్యర్థం మ. 12.20 నుంచి 1.53 వరకు | కర్నూలు

Published From : I Kurnool I Kadapa I Tirupathi I Anantapur I I Guntur I Visakhapatnam I Mangalagiri I Rajahmundry I Srikakulam I Tadepalligudem I Nellore I Ongole I


## ముదురుతున్న యుద్ధ మేఘాలు!



2లో

**సౌదీ అరేబియాకు 5బిలియన్ డాలర్ల ఆయుధాల విక్రయానికి అమెరికా గ్రీన్ సిగ్నల్..ఇరాన్, హూతీ రెబెల్స్ నుంచి సౌదీకి నిరంతరం ఎదురవుతున్న దాడులు..సౌదీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసే దిశగా అమెరికా నిర్ణయం**

ఆంధ్ర అక్షర ఈ-పేపర్

https://www.andharaakshara.com

## సిలబస్ దాటి విద్యార్థుల జీవితాల్లోకి వెళ్లండి

### జాతీయ ఉత్తమ టీచర్లతో ప్రధాని మోదీ ఆత్మీయ భేటీ

**టీచర్ గారూ..మంచి స్పీకర్ కావాలంటే నాకు చిట్కాలు చెప్పండి. అంటూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ అడిగితే ఆ ఉపాధ్యాయురాలి రియాక్షన్ ఏంటో తెలుసా? ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీతలతో మోదీ జరిపిన సమావేశం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఓవైపు నవ్వులు పూయిస్తూనే.. మరోవైపు పిల్లల్లో గ్యాడ్జెట్ల వ్యసనం, డ్రగ్స్ ముప్పుపై దేశ ఉపాధ్యాయులకు మోదీ ఇచ్చిన బలమైన సందేశం ఏంటో తెలుసుకుందాం.**



అక్షర న్యూస్, ఢిల్లీ, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసం జరిగిన ఈ ఆత్మీయ కలయికలో ప్రధానమంత్రి ఉపాధ్యాయులతో ఎంతో ఉల్లాసంగా ముచ్చటించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్రను కొనియాడటంతో పాటు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను ఆయన స్మరించుకున్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తమ విద్యాబోధనలోని వినూత్న పద్ధతులను ప్రధానితో పంచుకున్నారు. పిల్లలకు ఇంటర్వ్యూలు మిగతా 2లో..

## సర్వేపల్లి జీవితం ఆదర్శనీయం

### ఉపాధ్యాయులకు చంద్రబాబు శుభాకాంక్షలు

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు చంద్రబాబు శుభాకాంక్షలు.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..సర్వేపల్లి రాధాకృష్ణన్ విలువలను భావితరాలు పాటించాలని పిలుపునిచ్చిన సీఎం**



అక్షర న్యూస్, విజయవాడ, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని, ఆయన స్మృత్యర్థం సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సమాజ నిర్మాణంలోనూ, విద్యారంగంలోనూ గురువుల పాత్ర ఎంతో అమూల్యమైనదని మిగతా 2లో..

## ఘోర రోడ్డు ప్రమాదం.. 8మంది విద్యార్థుల దుర్మరణం

**కేరళలోని త్రిస్సూర్‌లో ఘటన..ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు..హైవేపై లారీని అక్రమంగా పార్క్ చేయడమే కారణమని అనుమానం.. గురువాయూర్ నుంచి కొడుంగల్లూర్ వెళ్తుండగా ఘటన**



అక్షర న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్, కేరళలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. త్రిస్సూర్ జిల్లాలో ఆగి ఉన్న లారీని ఓ కారు వేగంగా ఢీకొట్టిన ఘటనలో 8 మంది యువకులు దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. మృతులను తమిళనాడుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులుగా అనుమానిస్తున్నారు. పోలీసులు మిగతా 2లో..

## విచ్చలవిడిగా దోచుకుంటున్న ప్రైవేట్ స్కూళ్లు!

**స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపాటు..విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా రేవంత్ మౌనం వహిస్తున్నారన్న కవిత**



అక్షర న్యూస్, హైదరాబాద్, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా సాగుతున్న ఫీజుల దోపిడీపై కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా మిగతా 2లో..

## తిరుమలలో పోటెత్తిన భక్తులు

### దర్శనానికి 20 గంటల నిరీక్షణ

**వారాంతం కావడంతో తిరుమలకు పోటెత్తిన భక్తులు.. నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్ మెంట్లు..శుక్రవారం రోజు హుండీ ఆదాయం రూ.4.03 కోట్లు.. క్యూలైన్లలో భక్తులకు ఆహారం, తాగునీరు అందిస్తున్న టీటీడీ**

అక్షర న్యూస్ తిరుమల, వారాంతం కావడంతో తిరుమల గిరులు భక్తులతో కిక్కిరిశాయి. దేశం నలుమూలల నుంచి శ్రీవారి దర్శనం కోసం యాత్రికులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొండపై తీవ్ర రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ మిగతా 2లో..



## ఏపీ నీటి దోపిడీకి రేవంత్ సహకారం!

**శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలని కేఆర్ఎంబీ ఆదేశాలు.. తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అన్న కేటీఆర్..శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లను ఏపీకి రేవంత్ ధారాదత్తం చేస్తున్నారని విమర్శ**



అక్షర న్యూస్, హైదరాబాద్, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేయాలని జారీ చేసిన ఆదేశాలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు కోలుకోలేని గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీ నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి, నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. ఎల్‌నినో పేరు చెప్పి కేఆర్ఎంబీ తెలంగాణ హక్కులను కాలరాస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోరుమెదపక మిగతా 2లో..

## పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి!

### విద్యాశాఖలో కీలక మార్పులు!

### టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

**బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాం. .రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ.. సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్.. పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ**



అక్షర న్యూస్ హైదరాబాద్, విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే మిగతా 2లో..

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను!

**ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన.. వయసు పైబడటం వల్ల విశ్రాంతి.. తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి..ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న.. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్**



అక్షర న్యూస్, విజయవాడ, అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన మిగతా 2లో

## జంతర్ మంతర్ వద్ద లాఠీఛార్జ్ తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది

**ఢిల్లీ పోలీసులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం.. విద్యార్థులు, నిరసనకారులపై బలప్రయోగాన్ని తప్పుపట్టిన సుప్రీం కోర్టు..నిరసన తెలిపే హక్కు రాజ్యాంగ బద్ధమైనదని వ్యాఖ్య.. బాధ్యులైన అధికారుల తీరుపై నివేదిక సమర్పించాలని ఆదేశం**



అక్షర న్యూస్, ఢిల్లీ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు జరిపిన తీవ్ర లాఠీఛార్జ్, బలప్రయోగాన్ని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. జంతర్ మంతర్ ఘటనా స్థలంలో చోటుచేసుకున్న దారుణ పరిణామాలపై దాఖలైన మిగతా 2లో..

## ఇచ్ఛాపురాన్ని తీర్చిదిద్దుతాం

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు..సమీపంలోని ములపేట పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి.. ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో రోడ్లు, ఆర్వోబీల నిర్మాణంతో మౌలిక సదుపాయాల కల్పన.. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేస్తామని హామీ**



అక్షర న్యూస్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సమీపంలోని ములపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం వేగంగా సాగుతున్న నేపథ్యంలో, దానికి అనుబంధంగా ఇచ్ఛాపురం ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడం ద్వారా స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి మిగతా 2లో..

## అక్షర పంచ్




## ఆపరేషన్ సిందూర్' దెబ్బ!

### భారత్‌పై పాక్ కొత్త ఉగ్ర వ్యూహం



**నేరుగా పాక్ లింకులు బయటపడకుండా కొత్త పద్ధతులు..సిరియా, ఇరాక్ నుంచి హ్యాండ్లర్ల కార్యకలాపాలు..అల్‌ఖైదా, ఐఎస్ మాడ్యుల్స్ ద్వారా ఆదేశాలు..'లోన్ వుల్ఫ్' దాడులపై పాక్ దృష్టి..సోషల్ మీడియాతో యువతను లక్ష్యంగా చేసుకుంటున్న హ్యాండ్లర్లు**

అక్షర న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్, భారత్‌పై ఉగ్రవాద వ్యూహాన్ని పాకిస్థాన్ మిగతా 2లో..

## గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం!

**బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం..మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్..మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య.. విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని**



అక్షర న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్, ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని మిగతా 2లో..

## రాజ్యాంగం కల్పించిన ఆ స్వేచ్ఛ ముస్లింలకు వర్తించదా?

**సహారన్‌పుర్ కలెక్టరేట్‌లో మసీదు కూల్చివేత.. రాజ్యాంగ మత స్వేచ్ఛపై ఓవైసీ ప్రశ్న..1911 నాటి రికార్డులు ఉన్నాయన్న ఓవైసీ..కోర్టు ఆదేశాలతో కూల్చివేత చేపట్టిన అధికారులు.. ఘటనతో ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయ దుమారం**



అక్షర న్యూస్ హైదరాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్ కలెక్టరేట్ ప్రాంగణంలోని మసీదు కూల్చివేతపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ తీవ్రంగా స్పందించారు. ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ ఇక వర్తించదా? అని ప్రశ్నించారు. శనివారం మిగతా 2లో..

# ఘోర రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం రాత్రి 11:40 గంటల సమయంలో త్రిస్సూర్ జిల్లాలోని కైపమంగలం సమీపంలోని పనంబిక్కున్ను వద్ద జాతీయ రహదారి 66పై ఈ ప్రమాదం జరిగింది. తమిళనాడు రిజిస్ట్రేషన్ (59 8299) ఉన్న కారులో 8 మంది యువకులు గురువాయూర్ నుంచి కొడుంగల్లూర్ వైపు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో, నిర్మాణ పనులు జరుగుతున్న హైవేపై రోడ్డు పక్కన ఆగి ఉన్న గూడ్స్ లారీని వెనుక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయి లారీ కిందకు చొచ్చుకుపోయింది. దీంతో కారులోని వారంతా అందులోనే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారును కట్టర్లతో కత్తిరించి లోపల ఉన్న వారిని బయటకు తీశారు. అప్పటికే ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతులంతా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న పీఎస్ఎన్ఏ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులుగా ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాద స్థలంలో లభించిన ఓ విద్యార్థి ఐడీ కార్డు ఆధారంగా పోలీసులు ఈ నిర్ధారణకు వచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం త్రిస్సూర్ మెడికల్ కాలేజీ మార్చురీకి తరలించారు. నిర్మాణ పనులు జరుగుతున్న హైవేపై లారీని అక్రమంగా పార్క్ చేయడమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కర్మ రిపీట్స్.. కొండా సురేఖకు రోశయ్య శాపం!

అక్షర న్యూస్ కర్నూలు బ్యూరో. కొన్ని సంఘటనలు చూసినప్పుడు కర్మ సిద్ధాంతం నిజమే అని నమ్మాల్సి వస్తుంది. తెలంగాణ మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌తో కర్మ రిపీట్ అయింది. ఎలాగంటే.. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం తర్వాత.. కాంగ్రెస్ హైకమాండ్ సీనియర్ నాయుడు కొణిజేటి రోశయ్యను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించింది. జగన్‌కి దక్కాల్సిన సీఎం సీటులో రోశయ్య కూర్చోవడాన్ని ఒప్పులేనంటూ.. పెద్దాయన అనే గౌరవం లేకుండా రోశయ్య మొహం నేను చూడను అంటూ నానా మాటలు అని.. కొండా సురేఖ అప్పట్లోనే మంత్రి పదవికి రాజీనామా చేశారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు సెప్టెంబర్ 3 2009. పదిహేడేళ్ల తర్వాత అదే సెప్టెంబర్ 3న రేవంత్‌రెడ్డి మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడం చూస్తుంటే.. ఇది విధి ఆడిన వింత నాటకం అనిపించక మానదు. ఇంకో విచిత్రం ఏంటంటే.. కొండా సురేఖ భర్త.. కొండా మురళి పీపుల్స్ వార్ నక్సలైట్ గ్రూపులో పని చేసేవాడు. 2002లో వరంగల్‌కి చెందిన తెలుగుదేశం పార్టీ నేత కొల్లి ప్రతాప్‌రెడ్డిని కొండా మురళి హత్య చేశారనే ఆరోపణలు వచ్చాయి. అప్పటి వరంగల్ ఎస్పీ.. ప్రస్తుత జమ్మూ కాశ్మీర్ డీజీపీగా ఉన్న నళిన్ ప్రభాత్.. కొండా మురళిని వరంగల్ రోడ్ల మీద కొట్టుకొంటూ తీసుకెళ్లి అరెస్టు చేశారు. టీడీపీ నేత ఎర్రబెల్లి దయాకరరావు తనను ఎన్‌కౌంటర్ చేయించాలని ఒత్తిడి చేసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దని చెప్పడం వల్లే.. తాను ఇప్పటికీ బతికి ఉన్నానని.. కొండా మురళి స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. చంద్రబాబు దయతో బతికి బయటపడ్డామని అప్పట్లో కొండా మురళి చెబితే.. ఇప్పుడు చంద్రబాబు వల్లే తన మంత్రి పదవి పోయిందని కొండా సురేఖ ఆరోపించడం మరో విధి విచిత్రం. జగన్ కోసం కాంగ్రెస్ పార్టీని వదిలేసి వైసీపీలో చేరి.. అక్కడ మనుగడ లేదని అర్థమయ్యాక.. జగన్ మోసం చేశాడని ఆయన్ని కూడా తిట్టి పోసి.. టీఆర్ఎస్‌లో చేరిన కొండా సురేఖ.. తర్వాత కేసీఆర్, కేటీఆర్‌ల మీద తీవ్రమైన ఆరోపణలు చేసి మళ్లీ కాంగ్రెస్ గూటికే చేరుకున్నారు. ఏ పార్టీలోనూ నాయకత్వాన్ని గౌరవించే అలవాటు లేకపోవడం.. అంతులేని అహంకారం.. నోటి దరుసు వంటి కారణాలతోనే.. కొండా సురేఖకు ప్రస్తుత దుస్థితి దాపురించింది. స్వయం కృతాపరాధాన్ని గుర్తించకుండా.. ఎవరి మీదనో నిందలు వేయడం వల్ల మరింత నష్టమే తప్ప ఎలాంటి ఉపయోగమూ ఉండదని కొండా సురేఖ ఉదంతం స్పష్టం చేస్తోంది.

## జగన్‌ని భయపెడుతున్న సర్వే!

అక్షర న్యూస్ కర్నూల్ బ్యూరో, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి పవర్‌లోకి రావాలని పగటి కలలు కంటున్నాడు. వాటికి బ్రేక్ వేసింది ఇండియా టుడే – సీ ఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే. కూటమి పాలనపై ప్రజా వ్యతిరేకత మొదలయిందని, ఇటీవల వైసీపీ అనుకూల సర్వే ఒకటి వెలుగులోకి వచ్చింది.. దీనిపై తన ప్రెస్ మీట్‌లోనే ప్రశ్నలు అడిగించుకొని సంబరపడి పోయాడు జగన్. అది ఫేక్ సర్వే అని, అంత సీన్ లేదని 2024 ఎన్నికలలో వైసీపీ విజయం ఖాయమని తేల్చి చెప్పిన సర్వే నిపుణుడు ఆరా మస్తాన్ బల్ల గుద్ది మరీ చెప్పాడు. ఆరా మస్తాన్ వివరణతో డల్ అయిన వైసీపీ టీమ్‌కి, తాజాగా మూడ్ ఆఫ్ నేషన్ సర్వేతో క్లియర్ పిక్చర్ వచ్చిందనే చర్చ మొదలయింది.. సీ ఓటర్‌తో కలిసి ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఇండియా టుడే ప్రజల అభిప్రాయాలని, వారి ఆలోచన సరళిని, దేశంలో ప్రస్తుత రాజకీయ ట్రెండ్స్‌ని అంచనా వేస్తుంది. దేశవ్యాప్తంగా వేలమంది అభిప్రాయాలని పరిగణనలోకి తీసుకుంటుంది.. ఆగస్ట్ మూడవ వరకు చేసిన ఈ తాజా సర్వేలో మరోసారి ఢిల్లీ పీఠంపై ఎన్‌డీఏ కూటమి జెండా ఎగరవేయడం ఖాయం అని తేల్చి చెప్పింది.. ప్రస్తుతం ఎన్నికలు జరిగితే, ఎన్‌డీఏ కూటమికి 326 ఎంపీ స్థానాలు, ఇండీ కూటమికి 185 సీట్లు వస్తాయని తెలిపింది.. కేవలం బీజేపీ 261 స్థానాలు గెలవనుందని వివరించింది.. ఇక, కాంగ్రెస్ గతం కంటే కాస్త కోలుకొని 106 సీట్లు దక్కించు కుంటుందని ప్రకటించింది.. జెన్ జీ, కాక్‌రోచ్ జనతా పార్టీ ఉద్యమంతో ఎన్‌డీఏ హవా ముగిసిందని, ఇక తాను కాంగ్రెస్ కూటమిలోకి జంప్ చేయవచ్చని వైసీపీ అధినేత జగన్ గత కొంతకాలంగా భావిస్తున్నారనే లీకులు బయటకు వస్తున్నాయి .. బెంగళూరులో ఇటీవల జగన్... కాంగ్రెస్ కీలక నేత కేసీ వేణుగోపాల్‌ని సీక్రెట్‌గా కలిశారనే ప్రచారం జరుగుతోంది.. ఈ పరిణామం తర్వాతే వైసీపీలోని కీలక నేతలపై ఈడీ ఎటాక్స్ మొదలయ్యాయని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. పీలో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి సమర్ధవంతమైన పాలన అందిస్తోంది.. అభివృద్ధి, సంక్షేమంతో దూసుకుపోతోంది.. జగన్ విధ్వంసకర పాలన నుండి కోలుకుంటోంది.. ఏపీ రెవెన్యూ కూడా మెరుగుపడుతోంది.. ఈ నేపథ్యంలో జగన్‌కి మరోసారి చాన్స్ ఇవ్వడానికి ప్రజలు రెడీగా లేరు.. జగన్ ప్రమోటెడ్ సర్వేలు మినహా, టాప్ మోస్ట్ స్ట్రాటజిస్టులు సైతం ఏపీలో ఎన్‌డీఏ కూటమి హవాని తేల్చిపారేస్తున్నాయి.. ఈ విషయం జగన్‌కి బాగా తెలుసు.. ఇదే వైసీపీని టెన్షన్ పెడుతోంది.. మరి, రాబోయే రోజుల్లో జగన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకొని పార్టీని గట్టెక్కిస్తాడో ఆసక్తికరంగా మారుతోంది.

## 12వ పీఆర్సీకి గ్రీన్ సిగ్నల్!

అక్షర న్యూస్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని స్పష్టం చేసిన ఆయన, వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. శనివారం వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నిర్ణయాల ద్వారా ప్రభుత్వంపై ఏటా రూ.2,880 కోట్ల అదనపు భారం పడనుందని సీఎం కార్యాలయం వెల్లడించింది. 12వ పీఆర్సీ (గ్రా=జ): ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు.డీఏల చెల్లింపు: 2024 జూలై 1, 2025 జనవరి 1 తేదీలకు చెందిన రెండు కరువు భత్యం (డీఏ) బకాయిలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించాలని నిర్ణయించారు .సరెండర్ లీవులు: 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవుల మొత్తాన్ని వచ్చే సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి అంగీకరించారు. పోలీసులకు అదనపు లీవ్: పోలీసు సిబ్బందికి ఒక అదనపు సరెండర్ లీవ్‌ను ఈ దసరా పండుగకు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. అదనపు పెన్షన్: అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 2027 జనవరి నుంచి అమలు చేయనున్నారు. దీని ప్రకారం, 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిన వారికి 15 శాతం అదనపు పెన్షన్ లభిస్తుంది.ఉద్యోగుల ఆరోగ్య పథకం (జునూ): ఈహెచ్ఎస్‌ను మరింత పటిష్ఠం చేయాలని, వచ్చే నెల నుంచే ప్రతినెలా బిల్లుల చెల్లింపులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు ప్రభుత్వం నేరుగా చెల్లించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నేతలు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ మేరకు తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# సిలబస్ దాటి విద్యార్థుల..

(మొదటి పేజీ తరువాయి)

చేయడం నేర్పిస్తున్నానని ఒక ఉపాధ్యాయురాలు చెప్పగా.. "అలాగైతే మీ పిల్లలు ఇంట్లో తల్లిదండ్రులను కూడా వంట ఎందుకు చేశారంటూ ప్రశ్నిస్తున్నారా?" అని మోదీ చమత్కరించడంతో హాలులో నవ్వులు విరిశాయి. అలాగే విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్ నేర్పించే మరో టీచర్‌తో.. "నేను మీ స్టూడెంట్‌ని అనుకుంటే, మంచి వక్తగా ఎదగడానికి నాకు ఎలాంటి చిట్కాలు ఇస్తారు?" అని ప్రధాని అడిగారు. ఇందుకు ఆ టీచర్ కాస్త తడబడుతూనే.. నిరంతర సాధనతో పాటు మోదీ గారి వ్యక్తిత్వ ప్రభావాన్ని చూసి నేర్చుకోవచ్చని చెప్పడంతో వాతావరణం మరింత సందడిగా మారింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా పాఠశాల ముఖం చూడని కుటుంబాల నుంచి వచ్చిన మొదటి తరం పిల్లలు నేడు ఎన్ఐటీ, ఐఐటీ స్థాయి కలలను సాకారం చేసుకుంటున్న తీరును ఒక ఉపాధ్యాయుడు వివరించారు. మరోవైపు బ్రెస్ట్ క్యాన్సర్‌పై మహిళల్లో చైతన్యం తెచ్చేందుకు చేపట్టిన పరిశోధనల గురించి ఓ మహిళా టీచర్ ప్రస్తావించగా.. తన నియోజకవర్గమైన కాశీలో భారీ స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన విషయాన్ని మోదీ గుర్తుచేశారు. నేటి ఆధునిక కాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య స్క్రీన్ టైమ్ అని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రావాలంటే వారిని మైదానాల్లో ఆడే ఆటల వైపు, సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అలాగే యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిపై ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ మార్పులను గమనించాలని సూచించారు. కేవలం సిలబస్, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థుల జీవితాల్లోకి ప్రవేశించి, వారిలో దాగిన ప్రతిభను వెలికితీయాలని, ముఖ్యంగా వారిలో 'బాల్యం' చనిపోకుండా కాపాడాల్సిన బాధ్యత గురువులపైనే ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్' దెబ్బ!

(మొదటి పేజీ తరువాయి)

మార్చుకుంటున్నట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. నేరుగా పాక్ సంబంధాలు బయట పడకుండా కొత్త పద్ధతులను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నాయి. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద వ్యూహాన్ని పాకిస్థాన్ పూర్తిగా మార్చినట్లు అధికారులు తెలిపారు. పాక్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థల పాత ఉగ్ర మాన్యువల్స్‌ను వాడటం తగ్గించినట్లు సమాచారం. ఇవి భారత దర్యాప్తు సంస్థలకు బాగా పరిచయం కావడంతో దాడుల వెనుక పాక్ సంబంధాలను గుర్తించడం సులభ మవుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ పేరుతో ఉన్న మార్గదర్శకాలను విదేశాల్లోని హ్యాండ్లర్లు ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ఇస్లామాబాద్, కరాచీ, రావల్పిండి నుంచి ఆదేశాలు వచ్చేవని చెప్పారు. ప్రస్తుతం సిరియా, ఇరాక్ వంటి ప్రాంతాల నుంచి హ్యాండ్లర్లు పనిచేస్తున్నట్లు తెలిపారు. భారత్‌లోని యువతను నేరుగా సంప్రదించకుండా సోషల్ మీడియా ద్వారా లక్ష్యంగా చేసుకుంటున్నారని అధికారులు వివరించారు. ముందుగా వ్యక్తుల ప్రొఫైల్స్‌ను గుర్తిస్తారు. ఆ తర్వాత పరిచయం పెంచుకొని నియామకం, మత ఛాందసవాదం వైపు మళ్లించడం, దాడులకు ప్రణాళిక రూపొందించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఇలాంటి నెట్‌వర్క్‌ల ద్వారా 'లోన్ వుల్ఫ్' దాడులను ప్రోత్సహించా లని పాక్ ప్రయత్నిస్తున్నట్లు అధికారులు చెప్పారు. వీటికి పెద్ద మొత్తంలో డబ్బు, భారీ మాడ్యూల్స్ అవసరం ఉండవు. ఆన్‌లైన్‌లో ప్రభావితమైన వ్యక్తులు సొంతంగా దాడులకు పాల్పడే అవకాశం ఉంటుంది. దీంతో దాడి వెనుక అసలు కుట్రదారులను గుర్తించడం దర్యాప్తు సంస్థలకు కష్టమవుతుంది. పాక్ ఇలా వ్యూహం మార్చుకోవడానికి 'ఆపరేషన్ సిందూర్' ప్రధాన కారణమని అధికారులు తెలిపారు. మరోసారి అలాంటి ఆపరేషన్‌ను ఎదుర్కొనే పరిస్థితి పాకిస్థాన్‌కు లేదని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పాక్ ఉగ్ర మౌలిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసిందని చెప్పారు. అంతర్జాతీయ సంస్థల ఒత్తిడి, ముఖ్యంగా ఎఫ్ఏటీఎఫ్ నిఘా కూడా పాక్ వ్యూహం మారడానికి మరో కారణమని తెలిపారు. భవిష్యత్తులో భారత్‌పై జరిగే ఏ ఉగ్రదాడినైనా కేవలం సరిహద్దు దాటి జరిగిన ఉగ్ర చర్యగా చూడబోమని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. దాన్ని తమపై జరిగిన యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రకటించింది. దీంతో పాకిస్థాన్ తన ప్రమేయం బయటపడకుండా 'డినయబిలిటీ'కి ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## ముదురుతున్న యుద్ధ మేఘాలు!

**సౌదీ అరేబియాకు 5బిలియన్ డాలర్ల ఆయుధాల విక్రయానికి అమెరికా గ్రీన్ సిగ్నల్..ఇరాన్, హూతీ రెబెల్స్ నుంచి సౌదీకి నిరంతరం ఎదురవుతున్న దాడులు..సౌదీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసే దిశగా అమెరికా నిర్ణయం**

అక్షర న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్, ఆయుధాల విక్రయంపై కాంగ్రెస్ కు ఇప్పటికే సమాచారమిచ్చిన ట్రంప్ ప్రభుత్వం ఇరాన్‌తో ఉద్రిక్తతలు, ప్రాంతీయ పోరాటాలు పరాకాష్టకు చేరిన తరుణంలో, గల్ఫ్ మిత్రదేశమైన సౌదీ అరేబియాకు 5 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక బాంబులు, గైడెన్స్ కిట్లు, రక్షణ పరికరాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ దళాలు, యెమెన్‌లోని హూతీ రెబెల్స్ నుంచి నిరంతరం ఎదురవుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను తిప్పికొట్టేలా సౌదీ అరేబియా వైమానిక రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. అమెరికా భద్రతా ప్రయోజనాలకు అనుగుణంగా, నాటోయేతర కీలక భాగస్వామి యైన సౌదీ రక్షణను బలోపేతం చేయడంలో భాగంగానే ఈ ఒప్పందం కుదిరినట్లు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. ఈ ప్రతిపాదిత ఆయుధాల విక్రయంపై అగ్రరాజ్యం ఇప్పటికే తన కాంగ్రెస్‌కు అధికారిక సమాచారం అందించింది. పశ్చిమాసియాలో దాడులు తీవ్రరూపం దాల్చుతున్న సమయంలో అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

## విచ్చలవిడిగా దోచుకుంటున్న..

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ ఫీ రెగ్యులేటరీ కమిషన్‌ను తీసుకొస్తామని గతంలో ఇచ్చిన హామీ ఏమైందని, దానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు రెండేళ్లుగా కేబినెట్ దాటి బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి... పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. ప్రభుత్వ భూముల్లో నడిచే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సైతం ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచినా సర్కార్ మౌనంగా ఉండటం కార్పొరేట్ విద్యా వ్యాపారులకు బాసటగా నిలవడమేనని కవిత ఆరోపించారు. 1994 నాటి జీవో ప్రకారం వార్షిక ఫీజుల పెంపు 5 శాతానికి మించకూడదన్న స్పష్టమైన నిబంధన ఉన్నా దానిని పక్కనబెట్టి, విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. రాబోయే శాసనసభ సమావేశాల్లోనే తక్షణమే పాఠశాల ఫీజుల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప జేయాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఏపీ నీటి దోపిడీకి రేవంత్ సహకారం!

(మొదటి పేజీ తరువాయి)

పోవడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ నిబంధనల ప్రకారం, ఏ హక్కుతో వెలిగొండ ప్రాజెక్టుకు చట్టవిరుద్ధంగా నీటిని తరలిస్తోందో చెప్పాలని నిలదీసిన కేటీఆర్, ఏపీ నీటి దోపిడీ బోర్డు కళ్లకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అక్కడ ఏపీ ప్రభుత్వం తన రాష్ట్ర ప్రయోజనాల కోసం దర్జాగా వెలిగొండకు నీటిని తరలిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని రేవంత్ సర్కార్ మాత్రం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులను మూసివేసి ఏపీకి సహకరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన అసమర్థ పాలనతో శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేస్తే నాగార్జున సాగర్ ఎడమ కాలువ, కల్వకుర్తి, జూరాల, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల పథకాల కింద రైతుల పొలాలు ఎండిపోవడమే కాకుండా, బోర్ల కింద వ్యవసాయం చేసే రైతులకు కరెంట్ అందక తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలంలో ఆగస్టు 21న 169 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వలు కేవలం 15 రోజుల్లోనే 139 టీఎంసీలకు పడిపోవడంపై స్పందిస్తూ, ఈ వ్యవధిలోనే 30 టీఎంసీల నీరు ఎలా మాయమయ్యిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి వద్ద కేవలం మూడు మోటార్లు మాత్రమే నడుస్తున్నాయని, కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం కరవైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, రైతాంగానికి చేస్తున్న ద్రోహాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి తీరతామని కేటీఆర్ హెచ్చరించారు.

# జంతర్ మంతర్ వద్ద లాఠీచార్జ్..

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు రాజ్యాంగబద్ధమైనదని, ప్రశాంతంగా నిరసన వ్యక్తంచేసే వారిపై పోలీసులు క్రూరంగా వ్యవహరించడం ఎంతో విచారకరం, దిగ్భ్రాంతికరం అని వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే పోలీసుల దాడి, పెల్లెట్ గుండ్ల ప్రయోగం, మహిళా నిరసనకారులపై జరిగిన దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఐదుగురు సభ్యుల అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. శాంతియుత వాతావరణంలో విద్యార్థులు తమ సమస్యలపై నిరసన తెలుపుతుంటే పోలీసులు విచక్షణారహితంగా ప్రవర్తించడం ఎంతమాత్రం తగదని, ఈ ఘటనలో బాధ్యులైన అధికారుల తీరుపై నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు, కమిటీ ఏర్పాటుతో ఢిల్లీ పోలీసు వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి నెలకొంది.

# సర్వేపల్లి జీవితం..

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అత్యంత సామాన్య నేపథ్యం నుంచి వచ్చిన ఆయన, తన ఆదర్శవంతమైన జీవనశైలితో దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి బాధ్యతలను చేపట్టారని పేర్కొన్నారు. సర్వేపల్లి ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని.. ఆయన చూపిన మార్గాన్ని, పాటించిన విలువలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# తిరుమలలో పోటెత్తిన భక్తులు

(మొదటి పేజీ తరువాయి)

కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, క్యూలైన్లు వెలుపలికి విస్తరించాయి. ప్రస్తుతం టోకెన్లు లేని సాధారణ సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం కోసం సుమారు 20 గంటల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో భక్తులు కాలినడక మార్గాలు, బయట రింగు రోడ్డు వరకు ఉన్న క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు నిరంతరం పాలు, తాగునీరు, అల్పాహారం అందజేస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇక శుక్రవారం ఒక్కరోజే 68,374 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 35,241 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ద్వారా రూ.4.03 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ వెల్లడించింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తమ ప్రయాణాన్ని, దర్శనాన్ని తగిన జాగ్రత్తలతో ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఇచ్ఛాపురాన్ని తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)



అవకాశాలు కల్పిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి గుర్తుచేశారు. ప్రధానంగా రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబీ) ఏర్పాటు, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ వంటి ప్రాజెక్టులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూలపేట పోర్టు, అనుబంధ పరిశ్రమలు, ఆధునిక రవాణా సౌకర్యాలతో ఉత్తరాంధ్ర సరిహద్దు ప్రాంతాన్ని రాష్ట్రానికే తలమానికంగా, ఒక ముఖ్యమైన వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పసిడి ధరలో స్వల్ప పెరుగుదల

**దేశవ్యాప్తంగా స్వల్పంగా పెరిగిన బంగారం ధర..10 గ్రాముల పసిడిపై రూ.10 మేర పెరుగుదల.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,56,670..ఏపీ, తెలంగాణలో ఒకేలా కొనసాగుతున్న పసిడి రేట్లు**

అక్షర న్యూస్, విజయవాడ, దేశీయంగా బంగారం ధరలు నేడు (శనివారం) స్వల్పంగా పెరిగాయి. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన పసిడి ధరల్లో తాజాగా నామమాత్రపు పెరుగుదల నమోదైంది. 10 గ్రాముల బంగారంపై రూ. 10 మేర ధర పెరగగా, ఈ మార్పు 24 క్యారెట్లు, 22 క్యారెట్లు మరియు 18 క్యారెట్ల పసిడిపై ప్రతిబింబించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ వివరాల ప్రకారం, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,56,670 గా ఉంది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ. 1,43,610 కి చేరింది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ. 1,17,500 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లోనూ ఇవే ధరలు అమలవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, కడపతో పాటు తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ వంటి పట్టణాల్లోనూ పైన పేర్కొన్న ధరలకే బంగారం విక్రయాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, స్థానిక డిమాండ్ వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తుంటాయి. అయితే, వినియోగదారులు బంగారం కొనుగోలు చేసే ముందు సమీపంలోని షోరూమ్‌లలో తాజా ధరలను నిర్ధారించుకోవడం ఉత్తమం.



# పెండింగ్ టీచర్ల..

(మొదటి పేజీ తరువాయి)

చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిం దన్నారు. కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

## వచ్చే ఎన్నికల్లో..

(మొదటి పేజీ తరువాయి)



అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజక వర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మరోవైపు, రేపు నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## రాజ్యాంగం కల్పించిన..

(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారుజామున 5 గంటలకు మసీదును కూల్చివేసినట్లు తెలిపారు. మసీదు ఉనికిని నిరూపించే 1911 నాటి రికార్డులు కమిటీ వద్ద ఉన్నాయని ఓవైసీ చెప్పారు. శతాబ్దానికి పైగా అక్కడ ప్రార్థనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది 'వక్ఫ్ బై యూజర్' పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి అక్కడ ప్రార్థనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పుడు ఆ భూమిపై హక్కు ఎలా కోరుతుందని ఓవైసీ ప్రశ్నించారు. "మసీదు ముందే ఉంది.. కలెక్టరేట్ ఆ తర్వాత వచ్చింది" అని వ్యాఖ్యానించారు. మసీదును కూల్చేందుకు బుల్డోజర్ ఉపయోగించడాన్ని తప్పుబట్టారు. "నా మత స్వేచ్ఛ మీ దయపై ఆధారపడి లేదు" అని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల మేరకే కూల్చివేత చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మసీదును ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ నిర్మాణంగా కోర్టు గతంలో ప్రకటించింది. ముస్లిం పక్షం దాఖలు చేసిన అప్పీల్‌ను జిల్లా న్యాయస్థానం శుక్రవారం తిరస్కరించింది. దీంతో శనివారం భారీ భద్రత మధ్య కూల్చివేత చేపట్టారు. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగింది. సహారన్‌పూర్ వెళ్లేందుకు సిద్ధమైన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్‌ను పోలీసులు ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారని ఆమె వర్గం తెలిపింది. ఆమె నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ కూడా కూల్చివేతను తప్పుబట్టారు. భూమి రికార్డులు, వక్ఫ్ బోర్డు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. ఈ పరిణామంతో పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

## గ్లోబల్ లీడర్లలో..

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన... మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## కుప్పకూలుతున్న టాటా స్టాక్.. 7 నెలల్లో 47 శాతం పతనం.. లక్షల కోట్లు ఫట్!




కుప్పకూలుతున్న టాటా స్టాక్.. 7 నెలల్లో 47 శాతం పతనం.. లక్షల కోట్లు ఫట్!
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు అదే ఒడుదొడుకుల్లో కొనసాగుతున్నాయి. కొంత కాలంగా అంతర్జాతీయంగా అనిశ్చితి నేపథ్యంలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. ఇదే మార్కెట్లు పతనమయ్యేలా చేస్తోంది. ఈ క్రమంలోనే మనం ఒక ప్రముఖ స్టాక్ గురించి మాట్లాడుకుందాం. ఇది గతేడాది జులై నుంచి భారీగా పడిపోయి ఇన్వెస్టర్లకు భారీ నష్టాల్ని మిగిల్చింది.

: దిగ్గజ టాటా గ్రూప్‌కు చెందిన టాటా మోటార్స్ స్టాక్ కొంత కాలంగా భారీగా పతనం అవుతోంది. 2024 జులై నెలలో రూ. 1179 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరగా.. అక్కడి నుంచి దిగొస్తుంది. ఇప్పుడు 2025, మార్చి 3 నాటికి అది రూ. 621.10 కి పడిపోయింది. అంటే గత 7 నెలల నుంచి ఈ స్టాక్ పడుతూనే ఉందన్నమాట. ఈ క్రమంలోనే మార్కెట్ విలువ కూడా రికార్డు స్థాయిలో రూ. 2 లక్షల కోట్లకుపైగా పతనమైంది. ప్రధానంగా డిమాండ్ మందగించడమే ఈ స్టాక్ నష్టానికి కారణమని తెలుస్తోంది. ముఖ్యంగా జాగ్వా్ ల్యాండ్ రోవర్ (%జీూ=%) డిమాండ్ అవుట్‌లుక్ మెరుగ్గా లేకపోవడం సహా డొమెస్టిక్ ప్యాసింజర్ వెహికిల్ (%ూం%) సెగ్మెంట్లో కూడా ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో సవాళ్లను ఎదుర్కొంటోంది.

2023 సంవత్సరంలో చూసినట్లయితే టాప్ పెర్ఫామింగ్ స్టాక్స్‌లో టాటా మోటార్స్ ఒకటి. తన విలువను రెట్టింపు చేసుకోవడం సహా నిఫ్టీ 50 ఇండెక్స్‌లో ముందు వరుసలో నిలిచింది. అయితే ఆ తర్వాతి నుంచి పరిస్థితి తలకిందులైంది. ఇప్పుడు ఫిబ్రవరి నెలతో కలిపి వరుసగా ఏడో నెల కూడా పతనం కావడం గమనార్హం. ఒక్క ఫిబ్రవరి నెలలోనే ఈ స్టాక్ 13 శాతానికిపైగా పతనం కాగా.. 2024 అక్టోబర్ తర్వాత ఇదే అత్యధికం. ఆ సమయంలో 14.4 శాతం తగ్గింది.

2015 సంవత్సరం తర్వాత టాటా మోటార్స్ స్టాక్.. ఇలా వరుసగా ఏడో నెల పడిపోవడం ఇదే తొలిసారి. అప్పట్లో ఈ స్టాక్ పుంజుకునే ముందు ఇలాగే పడిపోయింది. మళ్లీ ఇన్నాళ్లకు అదే పునరావృతమైంది. ఇంకా గత ఏడాది వ్యవధిలో కూడా చూస్తే ఈ స్టాక్ 37 శాతం తగ్గింది. మార్చి 3 సెషన్లోనే ఈ స్టాక్ రూ. 606.20 వద్ద 52 వారాల కనిష్ట ధరను నమోదు చేసింది. ఇక 52 వారాల గరిష్ట ధర రూ. 1179 వద్ద ఉంది. అయితే లాంగ్ రన్‌లో మాత్రం కాస్త మెరుగైన ఫలితాల్నే అందించింది. గత ఐదేళ్ల కాలంలో ఇది 390 శాతానికిపైగా పెరిగింది.

కొంత కాలంగా త్రైమాసిక ఫలితాల్లోనూ ప్రదర్శన అంతంతమాత్రంగానే ఉంది. ఫిబ్రవరి నెలలో కంపెనీ దేశీయ విక్రయాలు 9 శాతం పడిపోయి 46,435 యూనిట్లుగానే నమోదయ్యాయి. అంతకుముందు ఏడాది ఇదే సమయంలో మాత్రం ఈ సంఖ్య 51,267 యూనిట్లుగా ఉంది. ఇంకా ఎలక్ట్రిక్ వెహికిల్ సెగ్మెంట్లో 23 శాతం పడిపోవడం గమనార్హం. ఇంకా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 22 శాతం పడిపోయి రూ. 5451 కోట్లుగా నమోదైంది. ఆదాయం మాత్రం 3 శాతం పెరిగి రూ. 1.13 లక్షల కోట్లకు చేరింది.

## RBI మరోసారి కీలక నిర్ణయం.. ఈసారి ఏకంగా రూ.1.9 లక్షల కోట్లు.. అందుకోసమేనటా..!




RBI మరోసారి కీలక నిర్ణయం.. ఈసారి ఏకంగా రూ.1.9 లక్షల కోట్లు.. అందుకోసమేనటా..!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆర్‌బీఐ చర్యలు చేపట్టింది. నెల రోజుల వ్యవస్థలో మొత్తంగా రూ.1.9 లక్షల కోట్లు బ్యాంకులకు అందించాలనే భావిస్తోంది. మరి ఎందుకు ఇలా చేస్తోందో తెలుసుకుందాం.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవల కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దాదాపు 5 సంవత్సరాల తర్వాత రెపో రేటును తగ్గించింది. అలాగే బ్యాంకుల వద్ద నగదు అందుబాటులో ఉండేందుకు ఈ కొత్త ఏడాది తొలి నుంచి తగిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది రిజర్వ్ బ్యాంక్. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులను జొప్పించేందుకు మరోసారి చర్యలను ప్రకటించింది. ఏ విధంగా బ్యాంకింగ్ వ్యవస్థలకి నిధులు అందుబాటులోకి తీసుకొస్తామనే ప్రక్రియను వెల్లడించింది

బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా సెక్యూరిటీలు కొనుగోలు, డాలర్, రూపాయి స్వాప్ వంటి చర్యల ద్వారా నెల రోజుల్లో మొత్తంగా రూ.1.9 లక్షల కోట్లు బ్యాంకులకు అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఫిబ్రవరి 28, 2025 రోజున 10 బిలియన్ డాలర్లకు సమానమైన డాలర్- రూపాయి స్వాప్ వేలాన్ని నిర్వహించింది ఆర్‌బీఐ. లిక్విడిటీని మరింత పెంచాలనే మరోసారి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. బ్యాంకుల వద్ద నగదు లభ్యత ఎక్కువగా ఉండడం వల్ల తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తాయి. దీంతో ప్రజలు ఎక్కువగా రుణాలు తీసుకునేందుకు ముందుకొస్తారు. వారి వద్ద నగదు ఉంటే కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే ఆర్‌బీఐ ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా మొత్తంగా రూ.1 లక్ష కోట్లకు సమానమైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. రూ.50 వేల కోట్లు చొప్పున రెండు విడతలుగా మార్చి 12వ తేదీ, మార్చి 18వ తేదీల్లో ఈ సెక్యూరిటీల కొనుగోళు ప్రక్రియను చేపడతామని తెలిపింది. దీంతో పాటుగా మార్చి 24వ తేదీన మరో 10 బిలియన్ డాలర్ల యూఎస్‌డీ లేదా ఐఎన్ఆర్ బై లేదా సెల్ స్వాప్ వేలాన్ని సైతం రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే అవకాశం ఉంది. బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. ఈ ఏడాది గత జనవరి, ఫిబ్రవరి నెలల్లోనూ ఇదే తరహా చర్యలు తీసుకుంది రిజర్వ్ బ్యాంక్. దానిని మార్చిలోనూ కొనసాగించాలని నిర్ణయించింది.

## స్టాక్ ట్రేడింగ్‌లో నష్టాలకు చెక్..పేటీఎంలో కొత్త ఫీచర్..!

స్టాక్ ట్రేడింగ్‌లో నష్టాలకు చెక్..పేటీఎంలో కొత్త ఫీచర్..!
ఆధునిక కాలంలో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్లలోని వివిధ రకాల యాప్ ల ద్వారా యూపీఐ విధానంలో సులభంగా నిర్వహించుకునే వీలు కలిగింది. రోడ్డు పక్కనే ఉండే చిన్న కిరాణా షాపు నుంచి ఫైవ్ స్టార్ హోటళ్ల వరకూ బిల్లులను వీటి ద్వారా చెల్లించవచ్చు. ఇలాంటి యాప్ లలో పేటీఎం ఒకటి. దీనికి అనేక మంది యూజర్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేటీఎం తన కస్టమర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. యూపీఐ ట్రేడింగ్ బ్లాక్ లకు వీలుండేలా అవకాశం కల్పించింది.

%ప్రస్తుతం స్టాక్ మార్కెట్ విపరీతంగా విస్తరించింది. ప్రతి ఒక్కరూ దానిలో పెట్టుబడులు పెడుతున్నారు. పేటీఎం కొత్త ఫీచర్ తో బ్రోకరేజ్ యాప్ లలో ట్రేడింగ్ చేస్తున్నప్పుడు స్టాక్ ట్రేడర్లు తమ బ్యాంక్ ఖాతాలో నిధులను నేరుగా బ్లాక్ చేసుకోవచ్చు. దీనివల్ల ట్రేడింగ్ ఖాతాలకు పెద్ద మొత్తాలను బదిలీ చేయనవసరం ఉండదు. బ్రోకర్లు డబ్బులను బదిలీ చేయడానికి బదులుగా వ్యాపారులు తమ ఖాతాలో నిధులను బ్లాక్ చేస్తారు.

పేటీఎంగా పిలిచే వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తీసుకువచ్చిన యూటీఐ ట్రేడింగ్ బ్లాక్ ఫీచర్ ను సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అని కూడా పిలుస్తారు. దీని వల్ల స్టాక్ ట్రేడర్లకు బ్రోకింగ్ అనుభవం సులభతరం అవుతుంది. బ్లాక్ చేసిన డబ్బు వినియోగదారుడి ఖాతాలోనే ఉంటుంది. ట్రేడ్ జరిగే వరకూ దాని మీద వడ్డీ అందుతుంది. ట్రేడింగ్ పూర్తయిన తర్వాత యూపీఐ పిన్ అవసరం లేకుండానే అవసరమైన మొత్తాన్ని తీసుకుంటుంది.

ప్రయోజనాలుజి
యూపీఐ ట్రేడింగ్ బ్లాక్ ల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్రోకర్లకు నిధులను బదిలీ చేయాల్సిన అవసరం లేదు. వాటిని బ్యాంకు ఖాతాలోనే బ్లాక్ చేసుకోవచ్చు.
ప్రముఖ బ్యాంకుల మద్దతుతో పేటీఎం యాప్ లో బ్లాక్ చేసిన నిధులను ఒకే చోట చాలా సులభంగా ట్రాక్ చేసుకోవచ్చు.
ట్రేడింగ్ పూర్తయ్యే వరకూ నిధులు బ్యాంకు ఖాతాలో ఉంటాయి కాబట్టి తద్వారా వడ్డీని సంపాదించుకోవచ్చు.
ట్రేడింగ్ సమయంలో యూపీఐ పిన్ అవసరం లేకుండానే లావాదేవీలను వేగవంతంగా జరపవచ్చు.
ట్రేడింగ్ బ్లాక్ ను ప్రారంభించే విధానం
ముందుగా మీ బ్రోకింగ్ ప్లాట్ ఫాం ఖాతాకు లాగిన్ అవ్వాలి.



నిధులను జోడించు అనే విభాగానికి వెళ్లాలి.
సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అనే ఆప్షన్ ను ఎంపిక చేసుకోవాలి.
అందుబాటులో ఉన్న చెల్లింపు ఎంపికల నుంచి పేటీఎం యాప్ ను ఎంచుకోవాలి.
ప్రక్రియ పూర్తి కావడానికి మీ యూపీఐ పిన్ నంబర్ ను నమోదు చేయాలి.

## చిన్న బోటుతో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు.. నడి మధ్యలో ఉండగా అమాంతంగా ఎగిరొచ్చిన..



ఒక
చిన్నపాటి బోటులో చేపల వేటకు వెళ్లిన వారికి ఎదురైంది మరోదే కాదు.. భారీ డాల్ఫిఫ్.. అవును 400కిలల బరువున్న డాల్ఫిన్ అమాంతంగా ఎగిరొచ్చి వారి బోటులోకి పడింది...ఆకాశం నుంచి ఏదో వింత వస్తువు తమ బోటుకి వచ్చిపడినట్టుగా సముద్ర జలాల్లోంచి గాల్లోకి ఎగిరిన డాల్ఫిన్ నేరుగా.. మత్స్యకారుల బోటులోనే పడింది.. ఇది ఎక్కడ జరిగింది..? ఆ తరువాత ఏం జరిగిందో పూర్తి వివరాల్లోకి వెళితే...

%సముద్రంలో వేటకు వెళ్లిన ముగ్గురు మత్స్యకారుల ప్రయాణం గందరగోళంగా మారింది. నడి సముద్రంలో వారికి ఎదురైన సీన్‌తో ఒక్కసారిగా వారి గుండెలు ఆగిపోయేలా చేసింది. ఒక చిన్నపాటి బోటులో చేపల వేటకు వెళ్లిన వారికి ఎదురైంది మరోదే కాదు.. భారీ డాల్ఫిఫ్.. అవును 400కిలల బరువున్న డాల్ఫిన్ అమాంతంగా ఎగిరొచ్చి వారి బోటులోకి పడింది%౫%ఆకాశం నుంచి ఏదో వింత వస్తువు తమ బోటుకి వచ్చిపడినట్టుగా సముద్ర జలాల్లోంచి గాల్లోకి ఎగిరిన డాల్ఫిన్ నేరుగా.. మత్స్యకారుల బోటులోనే పడింది.. ఇది ఎక్కడ జరిగింది..? ఆ తరువాత ఏం జరిగిందో పూర్తి వివరాల్లోకి వెళితే%౫ న్యూజిలాండ్‌కు చెందిన ముగ్గురు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లారు..వారు ప్రయాణిస్తున్న చిన్న చేపల బోటులోకి 400కిలోల డాల్ఫిన్ ఒక్కసారిగా ఎగిరి వచ్చి పడింది. ఆ సమయంలో ముగ్గురు మత్స్యకారులు బోటులోనే ఉన్నారు. గాల్లోంచి ఎగిరిపడ్డ డాల్ఫిన్ దాటికి ఆ ముగ్గురు మత్స్యకారుల్లో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. డాల్ఫిన్ తాకిడికి పడవ తీవ్రంగా దెబ్బతింది. డాల్ఫిన్‌కు కూడా గాయాలయ్యాయి. అక్కడ ఏం జరిగిందో కాసేపు వారికి ఏమీ అర్థం కాలేదు.. డాల్ఫిన్ ఆకాశంలోంచి కిందపడిందా అనే సందేహంలోనే ఉండిపోయారు..

Dolphin Crash Lands
మత్స్యకారులు వెళ్తున్న పడవ తీవ్రంగా దెబ్బతినటంతో న్యూజిలాండ్ కన్వర్సేషన్ ఏజెన్సీని సాయం కోరగా.. డాల్ఫిన్ సహా మత్స్యకారులను మరో బోటు ద్వారా తీరానికి చేర్చారు. ఆ సమయంలో డాల్ఫిన్‌ను తడిగా ఉంచడం కోసం వాటర్ ఫ్లష్ సాయంతో నీటిని చల్లారు. తీరం చేర్చాక డాల్ఫిన్‌కు వైద్యం అందించి తిరిగి సముద్రంలోకి వదిలేశారు..

## ఐటీలో మారిన పరిస్థితులు.. ఉద్యోగులకు ఊరట.. 35 రోజుల్లోనే చేతికి!

బెంచ్ టైం సగటున 45-60 రోజులుగా ఉండగా అది ఇప్పుడు 35-45




ఐటీ కంపెనీల్లో ఉద్యోగం రావడం ఎంత ముఖ్యమో ఆ తర్వాత రోజుల తరబడి బెంచ్‌పై కూర్చోకుండా ఉండడం కూడా అంతే ముఖ్యం. చాలా కంపెనీలు ఉద్యోగులను రోజుల తరబడి బెంచ్‌పై కూర్చోబెడుతుంటాయి. అయితే, గత ఏడాది కాలంలో ఐటీలో పరిస్థితులు మారాయని పలు నివేదికలు చెబుతున్నాయి. ఉద్యోగుల బెంచింగ్ టైమ్ భారీగా తగ్గినట్లు వెల్లడిస్తున్నాయి. 35 రోజుల వ్యవధిలోనే ప్రాజెక్టులు అప్పగిస్తున్నట్లు పేర్కొంటున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

ఌ దీవఅఫ్త్ర ుఱఎవ%: ఐటీ కంపెనీల్లో ఉద్యోగం పొందేందుకు ఎంతో కష్టపడతారు. ఉద్యోగం రాగానే ఎగిరిగంతేసే పరిస్థితులు ఉండవు. ఉద్యోగం రావడం ఎంత ముఖ్యమో బెంచ్‌పై కూర్చోకుండా తక్కువ సమయంలో ప్రాజెక్టును పొందడం చాలా ముఖ్యం. ఐటీ కంపెనీల్లో ప్రాజెక్టులు కేటాయించని ఉద్యోగులను బెంచింగ్ అంటారు. వీరిని బ్యాకప్‌లా కంపెనీలు భావిస్తాయి. అయితే, ఎక్కువ కాలం బెంచ్‌పై ఉంటే ఉద్యోగం కోల్పోయే పరిస్థితులూ ఎదురవుతుంటాయి. సాధారణంగా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారిని బెంచ్ పై కూర్చోబెడతారు. కానీ, కొన్నిసార్లు అనుభజ్ఞులైన సైతం బెంచ్ పైకి పంపిస్తారు. ఇలా వారు ఎక్కువ కాలం ఉంటే లేఆఫ్ రిస్క్ పెరుగుతుంది. కానీ, గత ఏడాదిన్నర కాలంగా ఈ పరిస్థితి మారుతోంది. బెంచ్ పై ఉన్న ఉద్యోగుల సంఖ్య, సమయమూ తగ్గుత వస్తోంది. ఇది ఐటీ ఉద్యోగులకు భారీ ఊరటగా చెప్పవచ్చు.

ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో వంటి పెద్ద ఐటీ కంపెనీ బెంచ్ పై ఉన్న ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తూ వస్తున్నాయి. అలాగే బెంచ్ పై ఉన్న సమయాన్నీ తగ్గిస్తున్నాయి. గత రెండేళ్లుగా ఆయా కంపెనీలు భారీగా నియామకాలు చేపట్టలేదు. బెంచ్ సమయం తగ్గడానికి ఇదే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. 2019-20 నుంచి 2020-21 వరకు ఐటీ కంపెనీల ఆదాయం రెండంకెల వృద్ధి కనబరిచింది. ఆ సమయంలో రోజులకు తగ్గినట్లు అన్ఎర్ఇన్‌సైట్ అనే మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ నివేదిక తెలిపింది. ఐటీ కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో బెంచ్ పై ఉండే ఉద్యోగుల సంఖ్య సగటున 10-15 శాతంగా ఉండేదని, ఇప్పుడు అది 2-5 శాతానికి పరిమితమైనట్లు టీమ్ లీజ్ డిజిటల్ వెల్లడించింది.

గతంలో కొత్తగా ఉద్యోగంలో చేరే వారినే బెంచ్ పై కూర్చోబెట్టే వారు. కానీ, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నిగం వంటి కొత్త టెక్నాలజీపై పట్టులేని ఉద్యోగులనూ బెంచ్ పై కూర్చోబెడుతున్నాయి. 9-14 సంవత్సరాల పని అనుభవం ఉన్న ఉద్యోగులు కూడా బెంచ్ లేఆఫ్ రిస్క్ ఎదుర్కొంటుండడం గమనార్హం. వారంతో కొత్త టెక్నాలజీ నేర్చుకోవాలని నిపుణులు సూచించారు. 2022, 2023లో బెంచ్ పై ఉండే వారి సంఖ్య ఎక్కువగా ఉండేది. కరోనా సమయంలో వచ్చిన భారీ ప్రాజెక్టులతో కంపెనీలు భారీగా నియామకాలు చేపట్టాయి. దీంతో బెంచ్ ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఆ తర్వాత ప్రాజెక్టుల తగ్గిపోయి ఆదాయాలు తగ్గిపోవడంతో కంపెనీలు వ్యయ నియంత్రణలకు దిగాయి. లేఆఫ్స్, కొత్త నియామకాల నిలిపివేత వంటి చర్యలు చేపట్టాయి. దీంతో ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గింది. సిబ్బంది వినియోగ రేటు 80-85 శాతానికి పెరిగింది. ఉద్యోగుల వలసలు 11-13 శాతానికి తగ్గాయి. టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ వంటి టైర్ 1 కంపెనీల్లో ఇప్పటికీ బెంచ్ పై ఉన్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. అయితే క్లయింట్లు అడిగిన వెంటనే ప్రాజెక్టుల కోసం వీరిని ఆయా సంస్థలు ఉపయోగించుకుంటున్నాయి. దీంతో కొత్త నియామకాలు తగ్గాయి. ఏఐ వల్ల ప్రాజెక్టుల సమయం, వ్యయం తగ్గుతోంది. ఇక మరోవైపు.. బెంచ్ ఉద్యోగుల భారాన్ని కంపెనీలు భరించాలని భావించడం లేదని తెలుస్తోంది. కొన్ని కంపెనీలు బెంచ్ ఉండాలని భావించడం లేదని, ఆ ఒత్తిడిని స్టాఫింగ్ కంపెనీలపైకి నెడుతున్నాయని స్టాఫింగ్ కంపెనీలు చెబుతున్నాయి.

## దశ తిప్పిన స్టాక్.. రూ.1 లక్ష పెడితే రూ.2 కోట్లొచ్చాయ్.. రూ.7 నుంచి రూ.1400 పెరిగిన షేరు

పవర్ ట్రాన్స్మిషన్ రంగానికి చెందిన జీఈ వెర్నోవా టీ%డ%డీ ఇండియా కంపెనీ షేరు తమ ఇన్వెస్టర్ల దశ తిప్పింది. లక్ష రూపాయల పెట్టుబడిని ఏకంగా రూ.2 కోట్లు చేసింది. ఏకంగా 20 వేల శాతం మేర లాభాలు అందించింది. ఈ స్టాక్ గురించి ఇప్పుడే పూర్తి వివరాలు తెలుసుకుందాం.

10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం? ఈ 1%జతీ% టర్మ్ ప్లాన్ చెక్ చేయండి

: మిడ్ క్యాప్ కేటగిరి పవర్ ట్రాన్స్మిషన్ సెక్టార్ కంపెనీ జీఈ వెర్నోవా టీ%డ%డీ ఇండియా లిమిటెడ్ (%+జు ఎవతీఅశీజు ుడఐ ×అుఱఖు ూఱఎఱ్‌వం%) షేరు కాసులు కురిపించింది. తమ షేర్ హోల్డర్స్ కి కళ్ళు చెదిరే లాభాలు ఇచ్చింది. ఈ కంపెనీ స్టాక్ గత 21 సంవత్సరాల్లో ఏకంగా 20,000 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. అంటే 21 ఏళ్ల క్రితం రూ. 1,00,000 పెట్టుబడి పెట్టి ఈ కంపెనీ స్టాక్స్ కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ సుమారు రూ. 2 కోట్లకుపైనే ఉంటుంది. 21 ఏళ్ల క్రితం రూ. 7 వద్ద ఉన్న షేర్ ధర రూ. 1400 వద్ద ట్రేడ్ అవుతోంది.




2024-25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీఈ వెర్నోవా టీ%డ%డీ ఇండియా లిమిటెడ్ కంపెనీ మంచి ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర లాభం ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపదికన ఏకంగా 191 శాతం మేర పెరిగి రూ. 143 కోట్లు నమోదు చేసింది. గత ఏడాది ఇదే మూడో త్రైమాసికంలో రూ. 49 కోట్లు మాత్రమే లాభం రావడం గమనార్హం. అలాగే డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆపరేషన్స్ రెవెన్యూ ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపదికన 28 శాతం పెరిగి రూ. 1074 కోట్లు నమోదైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆదాయం రూ. 839 కోట్లుగా ఉంది.

కంపెనీ స్టాక్ అవుట్ లుక్ గమనిస్తే స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో జీఈ వెర్నోవా టీ%డ%డీ ఇండియా కంపెనీ షేరు 2 శాతం లాభంతో రూ. 1387 వద్ద కొనసాగుతోంది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 2243 వద్ద ఉండగా కనిష్ఠ ధర రూ. 1273.30 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 2 శాతం నష్టపోగా గత నెల రోజుల్లో 19 శాతం నష్టపోయింది. గత ఆరు నెలల్లో 15 శాతం నష్టపోయింది. ఇక గత ఏడాదిలో ఈ షేరు సుమారు 43 శాతం లాభాన్ని ఇచ్చింది. గత ఐదేళ్లలో 1000 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 43,880 కోట్ల వద్ద ఉంది.

జీఈ వెర్నోవా టీ%డ%డీ ఇండియా దేశంలోని పవర్ ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లోని ప్రముఖ కంపెనీల్లో ఒకటి. పవర్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్ గేర్స్, సర్క్యూట్ బ్రేకర్స్, సబ్ స్టేషన్ ఆటోమేషన్ ఎక్విప్మెంట్స్ వంటి వివిధ ప్రొడక్ట్స్ తయారు చేయడంతో పాటు సర్వీసెస్ అందిస్తుంది.

# సంపాదకీయం






ఆ చీకటి రోజుల్లో నేనునా దేశం

వర్తమానం గతంతో ముడివడివుంటుంది. మన ప్రజాస్వామ్య వక్రగతికి ఒక పూర్వ దృష్టాంతంఎమర్జెన్సీ. ఈ జూన్ 26కు సరిగ్గా యాభై సంవత్సరాల క్రితం ఆ 'చీకటి అధ్యాయం' మొదలయింది. నేను నా 'లో ఆ చీకటి రోజుల గురించి వివరంగా రాశాను. అత్యవసర పరిస్థితి కాలంలో భారతదేశ చరిత్ర గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్నవారు ఎమ్మా టార్లో . ), గ్యాన్ ప్రకాశ్ (, క్రిస్టొఫెజఫ్రెలాట్, ప్రతినావ్ అనిల్ పుస్తకాలు చదవాల్సిందిగా సూచిస్తున్నాను. ఈ కాలమ్‌లో ఢిల్లీలో ఒక కళాశాల విద్యార్థిగా ఎమర్జెన్సీ కాలంలో నా వ్యక్తిగత అనుభవాలను రేఖా మాత్రంగా వివరిస్తాను. వీడని జ్ఞాపకాలవి. మే 1975లో నేను న్యూఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం పూర్తి చేశాను. వేసవి సెలవులకు డెహ్రాడూన్‌లో ఉండే నా తల్లిదండుల వద్దకు వెళ్లాను. సెలవుల్లో ఉన్నప్పుడే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. జూలై మూడవ వారంలో కళాశాల కేంపస్‌కు తిరిగివచ్చాను. ఎమర్జెన్సీ విషయం నా మనసులో లేనేలేదు. ప్రధాని ఇందిర తన ప్రత్యర్థులు అందరినీ ఖైదు చేయడం, దీని ప్రభావాలు, పర్యవసానాలు వర్తమాన, భావి భారతదేశంపై ఎలా ఉంటాయన్న విషయమై నేనేమీ ఆలోచించలేదు. అసలా విషయమే నాకు పట్టలేదు. అప్పుడు నా వయసు 17 సంవత్సరాలు మాత్రమే. కళాశాల క్రికెట్ జట్టులో నాకొక స్థానాన్ని దక్కించుకోవడం గురించే నా ధ్యాస అంతా. ఆ మాటకొస్తే స్టీఫెన్స్‌లోని నా సహపాఠాలు ఎవరికీ రాజకీయాల గురించి పెద్దగా ఆసక్తి లేనివారే. రాజకీయ వ్యవహారాల పట్ల మా ఉదాసీనతను కళాశాల పాలకవర్గం పనిగట్టుకుని ప్రోత్సహించేది. ఢిల్లీ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ యూనియన్ కార్యవర్గ స్థానాలకు ఎన్నికలు చాలా తీవ్ర పోటీతో జరిగాయి. ఆ ఎన్నికలలో ఓటు వేసేందుకు స్టీఫెన్స్ విద్యార్థులకు అనుమతి లేదు! విశ్వవిద్యాలయంలోని ఇతర కళాశాలల%-% హిందూ, హన్స్‌రాజ్, రాంజాస్, కిరోరిమాల్ విద్యార్థులు అందరూ చాలా ఉత్సాహంగా ఆ ఎన్నికలలో పాల్గొన్నారు. సరే, ఢిల్లీకి మరో చివర జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న విశ్వవిద్యాలయం విద్యార్థులు అందరూ రాజకీయాలలో మరింత చురుగ్గా ఉండేవారు. మహాత్మాగాంధీ సన్నిహితుడు సి.ఎఫ్ అండ్రూస్ మా కళాశాలలో అధ్యాపకుడుగా ఉండేవారు.

ఈ విషయాన్ని మేము గొప్పగా, సగర్వంగా చెప్పుకునేవాళ్లం. మా కళాశాల నుంచి హర్ దయాళ్, బ్రిజ్‌కృష్ణ చండీవాలా మొదలైన స్వాతంత్ర్య సమరయోధులు వచ్చినప్పటికీ ముంబై, పూణే, కోల్‌కతా, చెన్నై, వారణాసి, అలహాబాద్, పాట్నా తదితర నగరాలలోని కళాశాల?లతో పోలిస్తే స్వాతంత్ర్యోద్యమానికి చేసిన దోహదం వెలవెలబోతుంది. రాజకీయాల పట్ల ఉపేక్ష స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగింది. స్టీఫెన్స్ నుంచి ప్రభవించిన ప్రతిభావంతులు సివిల్ సర్వీసెస్‌లో చేరేందుకు ప్రథమ ప్రాధాన్యమిచ్చేవారు. 1960 దశకంలో కొంతమంది మార్క్సిజం పట్ల ఆకర్షితులయ్యారుగానీ వారు కేవలం దారి తప్పినవారు మాత్రమే. వారి సమకాలికులు ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ పదవులనధిష్ఠించడమే లక్ష్యంగా పెట్టుకునేవారు. జర్నలిస్టులు, విద్యావేత్తలు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు అయినవారూ చాలా మంది ఉన్నారు. నాకు తెలిసిన స్టీఫెన్స్ కళాశాలకు గుణ విశేషాలు చాలా ఉన్నాయిగానీ రాజకీయాలలో క్రియాశీలంగా పాల్గొనడం వాటిలో ఒకటి కానేకాదు. మేము వర్తమానంలో నివసించేవాళ్లం, భవిష్యత్తు వర్తమానం అయినప్పుడు మాత్రమే దాని గురించి ఆలోచించేవాళ్లం. వేసవి సెలవుల అనంతరం జూలైలో కళాశాలకు తిరిగివచ్చాను. కళాశాలలో పరిస్థితులు యథాతథంగా ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుల నిర్బంధం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు మమ్ములను ఏ మాత్రం ప్రభావితం చేయలేదు. ఎప్పటిలాగానే పిచ్చాపాటీ చేసేవాళ్లం, సందడి చేసేవాళ్లం, ఆడుకునేవాళ్లం. 1975 ద్వితీయార్ధంలో క్రికెట్‌లో నా నైపుణ్యాలను మరింతగా మెరుగుపరచుకోవడంపై శ్రద్ధ పెట్టాను. అలాగే నా తోటివారు తమ తమ ప్రత్యేక అభిరుచులకు ప్రాధాన్యమిచ్చేవారు. షేక్స్పియర్ నాటకాలు చదవడం, బ్రిడ్జి ఆడడం, శాస్త్రీయ సంగీతం వినడం మొదలైన వాటిపై వారు అమితాసక్తి చూపేవారు. సరే, ఎమర్జెన్సీ కొనసాగుతూనే ఉన్నది. దానిమాటున జరుగుతున్న ఘోరాలూ మాకు మెల్లమెల్లగా తెలియవస్తున్నాయి. ప్రధానమంత్రి కుమారుడు సంజయ్‌గాంధీకి ప్రమేయమున్న ఉదంతాలు తెలిసినప్పుడు దిగ్భ్రాంతికి లోనవుతుండేవాళ్లం. విద్యార్థులు ఎంతగానో అభిమానిస్తుండే విజయన్ (ఉన్ని) నాయర్ విషయం సంజయ్ దృష్టికి వెళ్లింది. ఆయన, విజయన్ డెహ్రాడూన్ స్కూల్‌లో సహ విద్యార్థులు. ఇరువురికీ ఉమ్మడి స్నేహితుడు అయిన ఒక వ్యక్తి ద్వారా కళాశాల అధ్యాపకత్వాన్ని వదిలివేసి, 'దేశాన్ని పాలించడం'లో తనకు సహాయకారిగా ఉండేందుకు రమ్మని సంజయ్ ఆహ్వానించాడు. అయితే ఇందుకు విజయన్ ససేమిరా అన్నారు. తాను తన వృత్తిలో సంతృప్తికరంగా ఉన్నానని సంజయ్‌కు సమాధానమిచ్చారు. యూనివర్సిటీ కాఫీ హౌస్‌లో మేము ఒక వ్యక్తిని రోజూ చూస్తుండేవాళ్లం. ఆయన గడ్డం గోధుమ రంగులో ఉండేది. ఆయన సులోచనాలు కూడా అదే రంగులో ఉండేవి. గంటల తరబడి అక్కడే కూర్చునేవాడు. సదా కాఫీ తాగుతూ ఉండేవారు. కాఫీ కాకపోతే ధూమపానం. చివరకు మేము ఆ వ్యక్తి ఇంటెలిజెన్స్ బ్యూరో ఏజెంట్ అనే నిర్ధారణకు వచ్చాం. కేంపస్‌లో పరిస్థితుల గురించి వాకబ్ చేయడమే అతని విధి. అందుకే నిత్యం యూనివర్సిటీ కాఫీ హౌస్‌లో ఉండేవాడు. ఈ అనుభవాలతో, నాలో అప్పటివరకు నిద్రాణంగా ఉన్న రాజకీయ చైతన్యం మేలుకోవడం ఆరంభమయింది.

ఏప్రిల్ 1976 రెండో వారంలో ఒక రాత్రి ఆకాశవాణి ప్రభుత్వ కాకారాయుడు ఒకరు చేసిన ఓ వ్యాఖ్య నా రాజకీయ చైతన్యాన్ని జాగరూకం చేసింది. ఆ రాత్రి మేము ఒక ట్రాన్సిస్టర్ రేడియో చుట్టూ మూగి క్రికెట్ కామెంటరీ వింటున్నాం. పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో వెస్టిండీస్‌పై టెస్ట్ మ్యాచ్ చివరిరోజు అది. 400కు పైగా పరుగులు సాధిస్తేగానీ మన జట్టు విజయం సాధించే అవకాశం లేదు. మన లిటిల్ మాస్టర్ల ద్వయం %-%సునీల్ గవాస్కర్, గుండప్ప విశ్వనాథ్ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. ఇంకేముంది, ఆకాశవాణిలోని మన వ్యాఖ్యాత తన ఆనందాన్ని ఇలా వ్యక్తంచేశాడు: 'యే ఇందిరాగాంధీ కా దేశ్ హై! యే బీస్ సూత్రి కారికారమ్ కా దేశ్ హై!' (ఇది ఇందిరాగాంధీ భూమి! ఇది ఆమె ఇరవైసూత్రాల కార్యక్రమం అమలవుతున్న దేశం). ఈ వ్యాఖ్య విన్న వెంటనే అది దేశానికి చాలా అవమానకరంగా ఉన్నదని నేను భావించాను. క్రికెటర్లు తమ ప్రతిభాపాటవాలతో దేశానికి సాధించిన కీర్తిచంద్రికలను నిరంకుశ పాలకురాలు అయిన రాజకీయవేత్త ఘనతగా పేర్కొనడం మితిమీరిన భజనపరత్వం కాక మరేమిటి? 1977 సంవత్సరారంభంలో ఎమర్జెన్సీని ఎత్తివేసి సార్వత్రిక ఎన్నికలు ప్రకటించారు. ఇందిర, ఆమె కాంగ్రెస్‌ను వ్యతిరేకించే నాలుగు పార్టీల కలయికతో కొత్త జనతా పార్టీ ఆవిర్భవించింది. మా కళాశాలకు సమీపంలో ఉన్న మారిస్ చౌక్‌లో జనతా పార్టీ ర్యాలీ నొకదాన్ని నిర్వహించారు. వేలాది ఇతర విద్యార్థులతో పాటు నేనూ ఆ సభకు వెళ్లాను. సోషలిస్టు రాజ్ నారాయణ్ నెహ్రూలకీర్తిశేషులు, సజీవులు, పుట్టబోయేవారు%-%పై తీవ్ర విమర్శలు చేశారు. నెహ్రూ సోదరి విజయలక్ష్మీ పండిట్ డెహ్రాడూన్ నుంచి ప్రత్యేకంగా వచ్చి ఆ ర్యాలీలో ప్రసంగించారు పౌర హక్కులు పునరుద్ధరించాలని, తన మేనకోడలి నియంతృత్వ పాలనకు చరమ వాక్యం పలకాలని ఓటర్లకు ఆమె పిలుపునిచ్చారు. పలువురు విద్యార్థి నాయకులు (మా కళాశాలకు చెందినవారు ఒక్కరూ లేరు), జనసంఘ్ నాయకుడు అటల్ బిహారీ వాజపేయి కూడా ఆ ర్యాలీలో ప్రసంగించారు. వాజపేయి ఉపన్యాసం శబ్ద సారళ్యంతో సంస్కారవంతంగాను, శ్రావ్యంగాను ఉన్నది. ఆయన హాస్యోక్తులు, చతురోక్తులకు శ్రోతలు పగలబడి నవ్వారు. క్రికెటేతర వ్యవహారాలు, సెయింట్ స్టీఫెన్స్ కళాశాల వెలుపలి ప్రపంచంపై నా శ్రద్ధాసక్తులను ఆ బహిరంగ సభ ఇతోధికంగా పెంచింది. ఈ ర్యాలీ అనంతరం కొద్దివారాలకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఓట్ల లెక్కింపు ఆరంభమయింది. నేనూ, నా స్నేహితుల బృందం పలు ప్రధానపత్రికల ప్రధాన కార్యాలయాలు ఉన్న బహదూర్ షా జాఫర్ మార్గ్‌కు వెళ్లాము. ఇంటర్నెట్ అప్పటికి ఇంకా సుదూర భావి అద్భుతమే. విశ్వసనీయమైన సమాచారానికి ఆకాశవాణి, దూరదర్శన్‌పై ఆధారపడే పరిస్థితి లేదు. ఒక పత్రికా కార్యాలయం బయట ఒక పెద్ద బ్లాక్ బోర్డ్‌పై ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు ఫ్లాష్ అవుతున్నాయి. అమేథీలో సంజయ్‌గాంధీ ఓడిపోయాడన్న వార్త వచ్చినప్పుడు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. రాయబరేలీలో ఇందిర అపజయం పాలయ్యారని తెలియగానే మరింతగా హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. నిరంకుశ పాలన ఓడిపోయింది. వంశపారంపర్య రాజకీయాలు ముగిశాయి. అవునా? అయ్యో! యాభై సంవత్సరాల తరువాత నిరంకుశ పాలన, వంశపారంపర్య రాజకీయాలు రెండూ మనలను వెంటాడుతున్నాయి, పీడిస్తున్నాయి. కాకపోతే తేడా అల్లా ఇప్పుడు వాటికి వివిధ పార్టీలలో ప్రాతినిధ్యం ఉన్నదిబీ పరిపూర్ణ ఆలంబన కూడా లభిస్తోంది.

## తూర్పు ఆఫ్రికాలో ఇనుపపాము




తూర్పు ఆఫ్రికాలో ఇనుపపాము

తూర్పు ఆఫ్రికాలోని ప్రాంతాలను అనుసంధానించడానికి, కెన్యా నుంచి ఉగాండా వరకూ రైలు మార్గాన్ని నిర్మించాలని బ్రిటిష్ సామ్రాజ్య పాలకులు నిర్ణయించారు. చౌక శ్రమశక్తికి వెసులుబాటు కల్పించిన బానిసత్వ వ్యవస్థ అప్పటికే రద్దయ్యింది. దీంతో రైలు మార్గాన్ని నిర్మించడానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన, తక్కువ ధరలో ఒప్పంద కార్మికులను భారతదేశం నుంచి తెచ్చుకోవచ్చు అనుకున్నారు తూర్పు ఆఫ్రికా వలస పాలకులు. దానికోసం 'ఇంపీరియల్ బ్రిటిష్ ఈస్ట్ ఆఫ్రికా కంపెనీ'ని 1888లో స్థాపించి, 1896లో మొంబాసా నుంచి విక్టోరియా సరస్సు దాకా రైల్వే ట్రాక్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అవసరమైన కార్మికులు, సహాయక అధికారులను నియమించడానికి బాధ్యత వహించే ఒక ఏజెంట్‌ను కరాచీలో నియమించారు. ప్రధాన నియామక కేంద్రమైన లాహోర్‌లో ఒక బ్రాంచ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. భారతదేశంలో రైల్వే నిర్మాణాన్ని ప్రారంభించిన దాదాపు 40 సంవత్సరాల తరువాతనే, తూర్పు ఆఫ్రికాలో రైళ్ల నిర్మాణ ఆలోచన మొదలయింది. భారతదేశంలో అటువంటి నిర్మాణ పనుల్లో పనిచేసిన కార్మికుల మీద బ్రిటిష్ వారి దృష్టి పడింది. ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం, జీతం, ఉచితంగా తిరుగు ప్రయాణం లాంటి జనాకర్షక హామీలతో, పంజాబ్‌లోని గ్రామాల నుంచి కేవలం మగ, యువకార్మికులను సమీకరించగలిగారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి చెందిన ప్రత్యేక చార్టర్డ్ స్టీమర్లలో వారినందరినీ కరాచీకి పంపారు. అక్కడి నుంచి మొంబాసాకు దాదాపు 3వేల మైళ్లు, తొమ్మిది రోజుల ప్రయాణం. 1896 జనవరి 24న మొంబాసాలో 350 మంది పంజాబీల మొదటి జట్టుతో ఒప్పంద కార్మిక వ్యవస్థ అక్కడ ప్రారంభమైంది. 7,500 మంది నైపుణ్యం ఉన్న కార్మికులు, 20 వేల మంది నైపుణ్యం లేని కార్మికులు భారతదేశం నుంచి వెళ్లారు. మొత్తం మీద, రైల్వే నిర్మాణంలో 32 వేల మంది భారతీయులు ఉపాధి పొందారు. 1898లో రైల్వే నిర్మాణం 100 మైళ్ల దూరం వరకూ సాగింది. తీరం నుంచి 326 కి.మీ దూరంలో ఉన్న నైరోబీకి మే 1899లో చేరుకుంది. ఆ తరువాత అక్కడ అది కీలకమైన ఓడరేవు అయింది. అయితే 200 మైళ్ల ప్రయాణం తరువాత, రైల్వే నిర్మాణంలో అత్యంత భయంకరమైన అధ్యాయాలలో ఒకటి 1898లో త్సావో నది మీద వంతెన నిర్మాణ సమయంలో జరిగింది. నరమాంస భక్షక మగ సింహాల జత,



కార్మికుల శిబిరాలకు చేరి, రాత్రిపూట గుడారాలలో నిద్రిస్తున్న కార్మికులను బయటకు లాగి భక్షించేవి. పది నెలల పాటు కొనసాగిన ఆ దాడిలో వందమందికి పైగా మరణించారు.

ఛానల్ ఫాలో అవ్వండి

వందలాది మంది కార్మికులు త్సావో నుంచి పారిపోవడంతో రైల్వే నిర్మాణం దాదాపు ఆగిపోయింది. ఆ సింహాలు కొంతకాలం తర్వాత, పనిలో ఉన్న పురుషులను వెంబడించడంలో నిపుణులయ్యాయి. సింహాలు అనుసరించిన పద్ధతులు అసాధారణమైనవి కావడంతో, ఆ రెండు మగ సింహాలూ కచ్చితంగా సింహాల శరీరంలోకి ప్రవేశించిన దెయ్యాలని భారతీయ కార్మికులు నమ్మడం మొదలుపెట్టారు. సింహాలను అంతం చేసే పని రైల్వే నిర్మాణాన్ని పర్యవేక్షించే ఇంజనీర్, లెఫ్టినెంట్ కల్నల్ జాన్ ప్యాటర్సన్ మీద పడింది. వారాల తరబడి నిరంతరాయంగా వెంబడించిన తర్వాత, ప్యాటర్సన్ ప్రాణాలకు తెగించి సింహాలను అంతం చేయగలిగాడు. వీటి నిర్మూలన ఆ రైల్వే చరిత్రలో ఒక భయంకరమైన అధ్యాయానికి ముగింపు పలికింది. 'దెయ్యం' 'చీకటి' అనే మారుపేరుతో వాటిని చెప్పుకునేవారు. రైలు నైరోబీ రైల్వే రిఫ్ట్ వ్యాలీ వైపు మళ్లిన తర్వాత ఆ ప్రాంతం మరీ ప్రమాదకరంగా మారింది. నిర్మాణం త్సావో నదికి చేరుకోకముందే, రైల్వే కార్మికుల మీద అక్కడి మాసాయి తెగ భయంకరంగా దాడి చేసింది. దానికి కారణం గతంలో (నవంబర్ 1895) ఇద్దరు మాసాయి గిరిజన బాలికల మీద అత్యాచారం జరగడమే. దానికి ప్రతిక్రియగా, మాసాయి తెగ దాదాపు ఆరు వందల మందికి పైగా రైల్వే కార్మికులను హతమార్చింది. మరొక ముఖ్యమైన ప్రతిబంధకం... అక్కడి సెత్సే దోమల కాటు. ఇవి కార్మికులలో నిద్ర జబ్బును సృష్టించేవి. క్లిష్టమైన భూభాగం కారణంగా చాలామంది మలేరియా, నల్ల జ్వరంతో మరణించారు. అనేక మరణాలకు అక్కడ ఏ వైద్య సదుపాయాలూ లేవు. పేలుడు పదార్థాలతో పని చేయడం వల్ల, వడదెబ్బల వల్ల, సొరంగాల తవ్వకాలలో కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. విక్టోరియా సరస్సుకి దగ్గరగా రైలు మార్గం విస్తరించడంతో నిర్మాణ పనుల్లో ఆటంకాలు మరింత పెరిగాయి. కార్మికుల పరిస్థితి మరింత దిగజారింది. అయినా భారతీయ ఒప్పంద కార్మికుల అకుంఠిత కృషి కారణంగా రైల్వే అథారిటీ ఆరేడు సంవత్సరాల వ్యవధిలోనే నిర్మాణాన్ని పూర్తి చేయగలిగింది. 1899లో తీరం నుంచి నైరోబీ వరకు, 1900 నాటికి నకురు ప్రాంతం వరకూ రైల్వే పనులు పూర్తయి, 1901లో విక్టోరియా సరస్సు తీరంలో కిసుము ప్రాంతానికి రైల్వే అథారిటీ చేరుకుంది. మొంబాసా నుంచి కిసుము దాదాపు 560 మైళ్ల దూరంలో ఉంది. కిసుముకు చేరుకునే నాటికి దాదాపు 2,500 మంది మరణించారు. 1903 నాటికి విక్టోరియా సరస్సు వరకు రైలు మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేశారు. పూర్తిగా స్థానిక కార్మికులపై ఆధారపడి ఉంటే రైల్వే నిర్మాణం కనీసం ఇరవై సంవత్సరాలు పట్టేదని బ్రిటిష్ అధికారులే భావించారు. ఆ ప్రశంస, కీర్తి అక్కడి ఒప్పంద భారతీయ కార్మికులకే చెందుతాయి. రైల్వేను నిర్మించడానికి మొత్తం 31,983 మంది భారతీయ కార్మికులు పని చేశారు. 6,454 మంది వ్యక్తులు ట్రాక్‌లు వేయడం మూలంగా అశక్తులయారు. రైల్వే నిర్మాణం పూర్తయిన తర్వాత 6,724 మందిని వారి సంరక్షిత రాజ్యంలో పని చేసేందుకు తీసుకున్నారు. వీరిలో 2,000 మందిని మాత్రమే రైల్వే శాఖల్లో నియమించుకున్నారు. ఆఫ్రికా సమాజానికి ఆ రైల్వే అనేక విధాలుగా ఉపయోగపడింది. భారతీయ ఒప్పంద కార్మికులు పోషించిన పాత్రతో తరువాత ఆఫ్రికా సమాజంలో అనేక మార్పులొచ్చాయి. రైల్వే నిర్మాణానికి ప్రారంభ ఖర్చు 50 లక్షల డాలర్లుగా నిర్ణయించబడినా, దాని నిర్మాణానికి బ్రిటిష్ వారికి 90 లక్షల డాలర్ల వరకూ ఖర్చయింది. అది పార్లమెంటులోను, మీడియాలోను తీవ్ర ఆగ్రహాన్ని సృష్టించింది. నిర్మాణం ప్రారంభించకముందే, ఈ ఆలోచనను వ్యతిరేకించినవారు చాలా మంది ఉన్నారు. వీరిలో ఒకరైన హెన్రీ లాబౌచెర్ కామన్స్ సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జ్ కర్జన్‌ను ఇలా ఆక్షేపించాడు: 'దీనికి ఎంత ఖర్చవుతుందో ఏ పదాలూ చెప్పలేవు/ దాని లక్ష్యం ఏమిటో ఏ మెదడూ ఊహించలేదు/ అది ఎక్కడి నుంచి మొదలవుతుందో ఎవరూ కనిపెట్టలేరు/ అది ఎక్కడికి వెళుతుందో ఎవరికీ తెలియదు... స్పష్టంగా అది ఒక ఉన్మాద లైను తప్ప మరొకటి కాదు' అని. ఉగాండా రైల్వేను లూనాటిక్ (ఉన్మాద/పిచ్చి) అనే పదంతో పేర్కొనడం అదే మొదటిసారి. 'లూనాటిక్ ఎక్స్‌ప్రెస్' అనే పదాన్ని చార్లెస్ మిల్లర్ 1971లో తన పుస్తకం 'ది లూనాటిక్ ఎక్స్‌ప్రెస్: యాన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇన్ ఇంపీరియలిజం'లో ఉపయోగించాడు.

అయితే కొంతమంది స్థానికులు ఆ ఎక్స్‌ప్రెస్‌ను 'ఇనుప పాము' అని పిలుచుకున్నారు. దానికి కారణం%-% ఇప్పుడు కెన్యాగా పిలువబడే ప్రదేశంలో యూరోపియన్లు అడుగుపెట్టడానికి వంద సంవత్సరాల క్రితమే, కిమ్నియోల్ అనే గిరిజన ప్రవక్త గడ్డి మైదానాల గుండా జారిపోయే ఒక క్రూరమైన 'ఇనుప పాము' గురించి మాట్లాడాడు. 'అది పశువులను మింగేస్తుందని, వారి భూములను దోచుకుంటుందని, దారిలో విధ్వంసం సృష్టిస్తుందని, ఆ మృగం, ఇంతకు ముందెన్నడూ చూడని ఒక రకమైన విదేశీయుడిని తీసుకువస్తుందని, ఒక రోజు వారి భూమిని పరిపాలించే వింతైన ఎర్రటి జుట్టు గల వ్యక్తిని తీసుకొస్తుందని' అతను చెప్పాడు. అతను చేసిన ప్రవచనం ఒక విషయాన్ని స్పష్టపరిచింది%-% అక్కడి ప్రజలకు కష్టాలు రాబోతున్నాయని! కిమ్నియోల్ ప్రవచనాలు నిజమని తేలినప్పటికీ 'ఇనుప పాము' ఆ ప్రజల జీవితాలను ఆయన కూడా ఊహించలేని విధంగా మార్చింది. ఆశ్చర్యంగా బ్రిటిష్ పత్రికలు సైతం దానిని 'ఇనుప పాము' అనే అన్నాయి, ఎందుకంటే దాని నిర్మాణ సమయంలో అపారమైన సంపద వృథా అయింది. ఆ ప్రాంతంలో నివసించిన తెగలు రైల్వే నిర్మాణాన్ని ప్రతిఘటించాయి. ఈ రైలు మార్గం ఉగాండా, కెన్యా అంతర్భాగాలను, కెన్యాలోని హిందూ మహాసముద్ర నౌకాశ్రయాన్ని మొంబాసాతో అనుసంధానించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో తూర్పు ఆఫ్రికాలో జర్మనీని ఓడించడానికి బ్రిటిష్ వారికి సహాయపడి, ఇతర వలస రాజ్యాలతో కమ్యూనికేషన్ కొనసాగించడానికి చాలా ముఖ్యమైనదిగా మారింది. రైల్వే రాకముందు నైరోబీ జనావాసాలు లేని చిత్తడినేల. నేడు నైరోబీ కెన్యాలో ముప్పై లక్షలకు పైగా జనాభా ఉన్న అతిపెద్ద నగరం. నిద్రాణస్థితిలో ఉన్న తీరప్రాంతం మొంబాసా అనంతరం పట్టణమై, ఆధునిక ఓడరేవుగా రూపాంతరం చెందింది. కెన్యాతో పోలిస్తే ఉగాండాకు ఇప్పుడు వ్యవసాయం నుంచి సమృద్ధిగా రాబడి వస్తోంది. 1938 నాటికి, పత్తి సాగు ఒక్కటే 30 లక్షల ఎకరాల భూమిని ఆక్రమించింది. 1900%-%04 సంవత్సరాల మధ్య బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా కమిషనర్‌గా ఉన్న చార్లెస్ ఎలియట్ వీటన్నింటినీ గమనించి ఇలా వ్యాఖ్యానించాడు: 'ఒక దేశం రైల్వేను సృష్టించడం అసాధారణం కాదు, కానీ రైల్వేనే ఒక దేశాన్ని సృష్టించడం అసాధారణం.'

## చిత్రపతి శివాజీ బొమ్మల సేన

చిత్రపతి శివాజీ బొమ్మల సేన

బొమ్మలు నిర్భయ ప్రకాశికలు. తెగువకి, ఎదురీతకి, నిలదీతకి నిజదర్శనాలు. ఒంటి రేఖాచిత్రమైనా సరే... కోటి సిపాయిల బలగాన్ని మించిన శక్తివంతం. ఒక వ్యంగ్యచిత్రం లక్ష అక్షరాలలో పొదిగిన భావానికంటే కూడా మహా మిన్న....

బొమ్మలు నిర్భయ ప్రకాశికలు. తెగువకి, ఎదురీతకి, నిలదీతకి నిజదర్శనాలు. ఒంటి రేఖాచిత్రమైనా సరే... కోటి సిపాయిల బలగాన్ని మించిన శక్తివంతం. ఒక వ్యంగ్యచిత్రం లక్ష అక్షరాలలో పొదిగిన భావానికంటే కూడా మహా మిన్న. వందశాతం గురి తప్పని బాలిస్టిక్ క్షిపణితో సమానం. ఇవి అతి శయోక్తులు కావు. క్రూర నియంతలను, కర్కోటక చక్రవర్తులను వేలెత్తి చూపి వెక్కిరించిన కార్టూనిస్టులు, చిత్రకారుల జీవిత కథలు కోకొల్లలు. ఏ ప్రజా కళకైనా ఉండేది అంతటి పదునే. అందుకే పాలకులకు అవంటే అస్సలు గిట్టదు. పైకి వినిపించకపోవచ్చును గానీ బొమ్మలు మనతో సంభాషిస్తాయి. మనలోని ఖాళీలను ప్రేమతనంతో నింపుతాయి. శైశవ గీతాలకి కోరస్ ఇస్తాయి. మనసుకి గాయమైతే మందు పూస్తాయి. నిస్పృహ పుటని మూసేసి ఆశల మీటని సుతారంగా తడతాయి. ఈ ఊరడింపే కళా ప్రయోజనానికి సూచిక. ఈ వరుసలో ఇప్పుడు తలుచుకోవలసిన ముఖ్యులు తల్లావజుల శివాజీ. ఆయన సీనియర్ పాత్రికేయుడు, చిత్రకారుడు, రచయిత, కళా విమర్శకుడు. ఆయన రాతలో, గీతలో హాస్యమూ, సున్నితత్వమూ సమతూకంలో ఒదిగిపోతాయి. విషయం ఎంత గాఢమైనదైనా ఇట్టే జీర్ణమైపోవడం ఆయన చిత్రాల స్వభావం. ఒకానొక కాలంలో ఆర్టిస్ట్ రాజుతో కలిసి ఆయన సృష్టించిన 'లింగా ది గ్రేట్' కార్టూన్ కదంబం సూపర్ డూపర్ హిట్. అంతకంటే ముందే 'ఆ నీలి నగరిలో' పేరుతో శివాజీ ఒక నవలిక రాశారు.

నగరానికి వచ్చిన ఒక బాలుడి జీవితంలో జరిగే సంఘటనలే ఇందులో కథాంశం. పిల్లల కోసమే శివాజీ ఎక్కువ ఆలోచిస్తారనడానికి ఇది మరొక దాఖలా. ప్రస్తుత ప్రస్తావనకి హేతువు కూడా ఇక్కడే ఉంది. గాజాలో గత కొన్ని నెలలుగా సాగుతున్న భీకర దాడుల్లో అసంఖ్యాకంగా పిల్లలు మరణించారు, మరణిస్తున్నారు. గాయపడ్డ చిన్నారుల సంఖ్య అంతకు అనేక రెట్లు అధికం. తప్పొప్పుల లెక్కలను అలా ఉంచితే, ఏ యుద్ధంలో అయినా అతిగా ఛిద్రమయ్యేది పిల్లలు, స్త్రీలు, వృద్ధుల జీవితాలే. గాజాలో ఇజ్రాయిల్ దళాల దాడుల్లో సాగుతున్న శిశువధ పట్ల ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయిల్ పౌరసమాజం కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న సందర్భాలున్నాయి. ఎక్కడికక్కడ కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు, చిత్రకారులు సహా వివిధ శ్రేణులవారు రకరకాల రూపాల్లో నిరసనలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తల్లావజుల శివాజీ డజను వరకు చిత్రాలు వేశారు. 'ఓ.. నౌ వెకేట్ గాజా లిటిల్ డియర్', 'ప్లాంట్ హోప్ ఏ గాజా', 'ఐ లవ్ వార్ ఎనీవేర్', 'లెట్ దేర్ బి హోప్.. గాజా', 'వెయిట్ యు విల్ హావ్ సమ్ మోర్.. గాజా' వంటి క్యాప్షన్స్‌తో శివాజీ వేసిన ఈ చిత్రాలు కార్టూన్ శైలిలో ఉన్నప్పటికీ, వ్యంగ్యం కంటే విషాదస్పర్శే మనసుని తాకుతుంది.










జెరూసలెంలోని హిబ్రూ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు డేవిడ్ షుల్మన్ ఇండియన్ స్టడీస్‌లో తులనాత్మక మత అధ్యయనం విభాగంలో ప్రొఫెసర్‌గా దీర్ఘకాలం పనిచేశారు. ఆయన కవి, చరిత్రకారుడు, ఇండాలజిస్ట్ కూడా. దక్షిణ భారత మత చరిత్ర, భారత రాజకీయాలు, ద్రవిడ భాషాశాస్త్రం, కర్ణాటక సంగీతం వంటి అంశాలలోనూ ఆయన నిష్ణాతులు. తమిళ, తెలుగు, హిందీ, సంస్కృత భాషల్లో పట్టున్న విద్యాధికుడు, –పీస్ యాక్టివిస్ట్ కూడా. ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ఆ దేశ పౌరసమాజంతో కలిసి అనేక నిరసన ప్రదర్శనలు నిర్వహించారాయన. శివాజీ సోదరులు తల్లావజుల పతంజలిశాస్త్రికి షుల్మన్‌తో స్నేహ సంబంధాలు ఉండటంతో శివాజీ వేసిన చిత్రాలను షుల్మన్‌కి పంపించారు పతంజలిశాస్త్రి. వాటిని చూసిన షుల్మన్ ఎంతో ఆసక్తి కనబరిచి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇజ్రాయిల్ పాలకుల వైఖరిని నిరసించే అక్కడి పౌరసమాజ ప్రముఖుడి ప్రశంసలందుకున్న చిత్రాలు ఈ శివాజీ బొమ్మలు. గాజాపై సాగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ నేడు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని లామకాన్‌లో 'హైదరాబాద్ ఫర్ ద చిల్డ్రన్ ఆఫ్ గాజా' పేరుతో ఒక కార్యక్రమం జరుగుతున్నది. ఇందులో కవి గాయకులు, చిత్రకారులు, కళాకారులు, ప్రజాసంఘాల నేతలు పాల్గొంటున్నారు. ఈ తరుణంలో శివాజీపై గౌరవంతో ఆయన చిత్రాలను పోస్టర్లుగా తీర్చి ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. యుద్ధ వ్యతిరేక చిత్రకారుడు, చిన్నారుల శ్రేయోభిలాషి శివాజీకి అభినందనలు.




# డయాబెటిస్‌కు పర్ఫెక్ట్ ప్రకృతి చిట్కా.. ఈ ఆకుల కషాయం తాగితే దెబ్బకు మొత్తం కంట్రోల్

చాలా మంది చిన్న అనారోగ్య సమస్యలకే లక్షలు పెడతారు అంత డబ్బు పెట్టినా కూడా ఎలాంటి ఫలితం ఉండదు. ఈ పల్లెటూరి చిట్కాలు పాటిస్తే మీరు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. మరి ఆలస్యం చేయకుండా ఆ టిప్స్ ఏంటో ఇక్కడ వివరంగా చదివి తెలుసుకుందాం.ఆరోగ్యం మంచిగా ఉండటం కోసం ఆయుర్వేద చిట్కాలు బాగా పని చేస్తాయి. వాటిలో పుదీనా ఆకులు కూడా ఒకటి. వీటిని నీటిలో బాగా మరిగించి తీసుకోవడం జీర్ణ వ్యవస్థ పని తీరు కూడామెరుగుపడుతుంది. రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్, జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయి. ఇటీవలే కాలంలో చాలా చిన్న వయస్సు నుంచే డయాబెటిస్ వస్తుంది. ఎవరికైనా ఒక్కసారి షుగర్ సమస్య వస్తే దాని కోసం జీవితకాలం వాడుతూనే ఉండాలి. ఇంకా వీళ్ళు డయాబెటిస్ నియంత్రణలో ఉంచే ఫుడ్స్ ను తీసుకోవాలి. డయాబెటిస్ అదుపులో ఉంటే మనిషి కూడా ఆరోగ్యంగా ఉంటారు డయాబెటిస్ చెక్ పెట్టడానికి ఈ టీ మంచిగా ఉపయోగపడుతుంది. ముందుగా గ్యాస్ వెలిగించి పొయ్యి మీద ఒక మీడియం సైజ్ గిన్నె పెట్టి ఒక గ్లాస్ నీళ్ళు పోసి కడిగిన పుదీనా ఆకులు, ఒక దాల్చిన చెక్క ముక్కను వేసి కనీసం 10 నిమిషాల పాటు బాగా మరిగించి ఆ



తరవాత నీటిని వడకట్టి వాటిని పరగడుపున తాగాలి.ఈ టీ తాగటం వలన బాడీలో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది అంతే కాదు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.

# ఆరోగ్యం అనుకుంటే పొరపాటే.. ఈ కూరగాయ వీరికి విషంతో సమానం

చాలా మంది వెజిటేబుల్స్ ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు. కొంత మంది మాత్రం నాన్ వెజ్ చాలా ఇష్టంగా తింటారు. ఇక కూరగాయలు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు. కానీ ఒక కూరగాయ మాత్రం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ కొందరికి అది విషంతో సమానం అంట, ఇంతకీ అది ఏమిటి అంటే? బెండకాయ తినడం ఇష్టం లేని వారు ఎవరు ఉంటారు చెప్పండి. చాలా మంది బెండకాయతో అనేక రకాల వంటకాలు ప్రిపేర్ చేసుకొని తింటారు. కొందరు బెండకాయ ఫ్రై చేసుకుంటే మరికొంత మంది బెండకా సూప్, కర్రీ ఇలా రకరకాల వంటలు ప్రిపేర్ చేసుకొని తింటారు.ఇక మార్కెట్‌కు వెళ్లిన ప్రతి సారి తప్పకుండా బెండకాయలు కొనుగోలు చేసి తీసుకొస్తుంటారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిదని ఎక్కువగా తినేస్తుంటారు. అయితే బెండకాయ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ కొంత మంది వీటిని అస్సలే తినకూడదంట. కాగా, బెండకాయ ఎవరు తినకూడదో విటమిన్ కే చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. అందువలన ఎవరు అయితే రక్తపలచబడటానికి ట్యాబ్ లెట్స్ వాడుతున్నారో, లేదా కొన్ని రకాల మందులు వాడే వారు కూడా వీలైనంత వరకు బెండకాయ తినకపోవడమే మంచిది అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అంతే కాకుండా కిడ్నీ రాళ్ల సమస్యలతో సతమతం అయ్యే వారు కూడా వీలైనంత వరకు బెండకాయకు దూరంగా ఉండాలంట.కొంత మంది జీర్ణ సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. అయితే ఎవరు అయితే కడుపు నొప్పి, అజీర్ణం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటారో వారు కూడా వీలైనంత వరకు బెండకాయకు దూరంగా ఉండటం మంచిదంట. లేకపోతే ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. అలాగే అలర్జీ వంటి సమస్యలతో బాధ పడే వారు కూడా బెండకాయలు తినకూడదంట



# రోజుకో టీ స్పూన్ ఇది తీసుకుంటే చాలు.. పిల్లలు, పెద్దల కడుపులో నులిపురుగులు మటాష్

కొందరు పిల్లలు ఎంత తిన్నా కూడా ఎప్పుడూ సన్నగానే ఉంటారు. ఇంకొందరు కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటారు అసలు సమస్య ఏంటో కూడా తెలుసుకోరు? అలా తరచూ కడుపు నొప్పి వస్తే నులిపురుగులు ఉన్నట్టే. అయితే, మీరు దీనిని ఇంటి చిట్కాతో తగ్గించుకోవచ్చు. ఈ సమస్య పిల్లల నుంచి పెద్దల వరకు బాధ పడుతూనే ఉంటారు.కడుపులో నులిపురుగుల సమస్య సాధారణం అయితే ఇది చిన్న పిల్లలలో బాగా కనబడుతోంది. ఇంకా చెప్పాలంటే పెద్దవారిలో కూడా ఇది కనిపిస్తుంది. అసలు ఇది ఎందుకు వస్తుందంటే శుభ్రత లేని ఆహారం తీసుకున్నపుడు ఈ నులిపురుగులు ఏర్పడతాయి. ఇది మరి ఎక్కువగా ఉన్నప్పుడ కడుపు నొప్పి రావటం, నీరసం వంటివి వస్తాయి ఇది మరింత తీవ్రతరం అయ్యే వరకు ఉంచకూడదు వీటిని వీలైనంత వరకు తగ్గించుకోవాలి. ఎంతకీ తగ్గకపోతే వైద్యుని సలహాలను పాటిస్తూ ఉండాలి అప్పుడే ఉపశమనం పొందుతారు. ఇంకా ఈ ఇంటి చిట్కాతో కూడా దీనిని తగ్గించుకోవచ్చు. రెండు వెల్లుల్లి రెబ్బలను తీసుకుని దాని మీద తొక్క తీసి పేస్ట్ గా చేయాలి. ఇంకా దీనిలో లవంగాల పొడి ఉద వేసి కలపాలి.దీనిలో వేసే లవంగాలు కూడా మంచిగా పని చేస్తాయి ఇంకా దీనిలో ఉండే యాంటి మైక్రోబియల్ గుణాలు ఈ నులిపురుగులను ఇవి పొట్టలోనే అంతం చేస్తాయి. ఇవి గుడ్లు పెట్టనివ్వకుండా అడ్డుకుంటాయి. అలాగే నులిపురుగులు, చెడు బ్యాక్టీరియాను కూడా ఇది నాశనం చేస్తుంది. అంత బాగా పని చేస్తుంది.పిల్లలకైతే అరస్పూన్ సరిపోతోంది. ఇక పెద్ద వాళ్లు అయితే ఒక స్పూన్ తీసుకుంటే తగ్గుతుంది. మితంగానే తీసుకోండి ఎక్కువగా తీసుకోకండి



# ఇలా చేస్తే చాలు, తులసి మొక్క ఎప్పుడూ పచ్చగా కళకళలాడటం పక్కా..

ఎంత జాగ్రత్తగా చూసుకున్నా మీ తులసి మొక్క వాడిపోతోందా? అసలు తులసి ఎండిపోవడానికి కారణం మనం తెలియక చేసే కొన్ని చిన్న చిన్న తప్పులే. విత్తనాలు ఎప్పుడు కత్తిరించాలి? నీళ్లు ఎంత పోయాలి? నిపుణుడు తరుణ్ చోప్రా చెప్పిన ఈ సీక్రెట్ టిప్స్ పాటిస్తే మీ తులసి మొక్క ఎప్పుడూ కళకళలాడుతూనే ఉంటుంది.మన దేశంలో తులసి మొక్క లేని ఇల్లు ఉండడం చాలా అరుదు. ఇంటికి పవిత్రతను, అందాన్ని తీసుకురావడమే కాకుండా తులసిలో ఉన్న ఔషధ గుణాలు కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. అయితే చాలామంది ఇళ్లలో తులసి మొక్క నాటిన కొద్ది రోజులకే వాడిపోవడం, ఆకులు రాలిపోయి ఎండిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, తులసి మొక్క ఏడాది పొడవునా పచ్చగా, దట్టంగా పెరిగేందుకు ప్రముఖ గార్డెనింగ్ నిపుణుడు తరుణ్ చోప్రా సోషల్ మీడియాలో కొన్ని విలువైన చిట్కాలనుపంచుకున్నారు.తుల సి మంజరులను ఎప్పటికప్పుడు తుంచేయండి తులసి మొక్క గుబురుగా పెరగకపోవడానికి ప్రధాన కారణం దానిపై వచ్చే పూత లేదా విత్తన మొగ్గలే. మొక్కపై విత్తనాలు పెరిగే కొద్దీ, అది తన పూర్తి శక్తిని కొత్త కొమ్మలు, ఆకులను ఉత్పత్తి చేయడంపై కాకుండా విత్తనాలపైనే కేంద్రీకరిస్తుంది. ఫలితంగా మొక్క ఎదుగుదల ఆగిపోయి త్వరగా ఎండిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మొక్కపై పూత కనిపించిన వెంటనే వాటిని సున్నితంగా కత్తిరిస్తూ ఉండాలి. దీనివల్ల మొక్క నుంచి సరికొత్త కొమ్మల మారుతుంది.కుండీలోని మట్టిని వదులు చేయండి తులసి మొక్క వేర్లకు తగినంత గాలి, పోషకాలు అందాలంటే కుండీలోని మట్టిని అప్పుడప్పుడు వదులు చేస్తూ ఉండాలి. మొక్క ప్రధాన వేర్లకు ఎలాంటి గాయం కాకుండా జాగ్రత్త వహిస్తూ, చిన్న పరికరంతో పై మట్టిని సున్నితంగా కలపడం లేదా గుల్ల చేయడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల వేర్ల వ్యవస్థబలోపేతమవుతుంది.ఏడా దికి రెండు మూడు సార్లు వర్మీ కంపోస్ట్ మొక్క ఎదుగుదలకు పోషకాలు అత్యంత అవసరం. తులసి మొక్క ఆరోగ్యంగా ఉండాలంటే సంవత్సరానికి కనీసం రెండు లేదా మూడు సార్లు 150 నుంచి 200 గ్రాముల వర్మీకంపోస్ట్ ఎరువును కుండీలో వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సహజసిద్ధమైన ఈ సేంద్రియ ఎరువు మొక్కకు అవసరమైన స్థూల, సూక్ష్మ పోషకాలను అందించి ఆకులు ఎల్లప్పుడూ నిగనిగలాడేలా చేస్తుంది.కుండీ సైజుపై శ్రద్ధ పెట్టండి మొక్క నాటే కుండీ పరిమాణం కూడా దాని ఆయుష్షును నిర్ణయిస్తుంది. తులసి మొక్క వేర్లు స్వేచ్ఛగా వ్యాపించేందుకు కనీసం 12 నుంచి 15 అంగుళాల లోతు, వెడల్పు ఉన్న కుండీని మాత్రమే ఎంచుకోవాలి. మరీ చిన్న కుండీలలో నాటితే వేర్లు ఇరుకై మొక్క వాడిపోతుంది.తీవ్రమైన ఎండ, చలి నుంచి కాపాడండి వాతావరణ మార్పుల ప్రభావం తులసిపై తీవ్రంగా ఉంటుంది.



విపరీతమైన ఎండ కాసేటప్పుడు లేదా తీవ్రమైన చలిగాలులు, మంచు కురిసే సమయాల్లో మొక్కను కాస్త నీడ ఉన్న ప్రదేశానికి మార్చడం మంచిది. సీజన్‌కు తగినట్టుగా కుండీ ఉండే స్థానాన్ని మార్చడం వల్ల మొక్క సురక్షితంగా ఉంటుంది.అతిగా నీరు పోయకండి తులసి మొక్క ఎండిపోవడానికి అత్యధికంగా కారణమయ్యే అంశం అతిగా నీరు పోయడమే. నిత్య పూజల పేరుతో ఎక్కువ నీళ్లు పోస్తే వేర్లు కుళ్లిపోతాయి. కుండీలోని పైమట్టి ఎండిపోయినట్లు అనిపించినప్పుడు లేదా తేమ తగ్గినప్పుడు మాత్రమే కొద్దిగా నీరు పోయాలి.ఈ సులభమైన చిట్కాలను పాటిస్తే మీ ఇంట్లోని తులసి మొక్క ఏళ్ల తరబడి పచ్చగా, ఏపుగా, కలకలలాడుతూ ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# ఎడమ వైపే చొక్కా జేబు ఎందుకు? తెలియకుండానే పాటిస్తున్న ఈ డిజైన్ వెనుక అసలు కారణం ఇదే

చొక్కా జేబు ఎడమ వైపునే ఎందుకు ఉంటుందో ఎప్పుడైనా ఆలోచించారా? దీని వెనుక సైనిక చరిత్ర, కుడిచేతి వాటం ఉన్నవారికి సౌకర్యం, చేతి కదలిక, దుస్తుల డిజైన్, ఫ్యాషన్ అలవాట్లు వంటి ఆసక్తికరమైన కారణాలు ఉన్నాయని తెలుసా? వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.మన రోజువారీ జీవితంలో ఎన్నో విషయాలను మనం పెద్దగా ఆలోచించకుండానే అనుసరిస్తుంటాం. వాటిలో చొక్కా జేబు కూడా ఒకటి. పురుషుల చొక్కాలు, టీ-షర్టుల్లో జేబు ఉంటే సాధారణంగా అది ఎడమ వైపునే కనిపిస్తుంది. అయితే అసలు జేబును ఎడమ వైపునే ఎందుకు పెడతారు? దీని వెనుక చరిత్ర, అలవాటు, సౌకర్యం, డిజైన్ వంటి అనేక కారణాలు ఉన్నాయని తెలుస్తోంది.సైనిక ప్రభావం కూడా ఒక కారణమే చొక్కా జేబులు ఎడమ వైపున ఉండటానికి చారిత్రకంగా సైనిక దుస్తుల ప్రభావం ఒక ముఖ్యమైన కారణంగా చెప్పబడుతుంది. గతంలో దుస్తులు కేవలం అందం కోసం కాకుండా, అవసరమైన వస్తువులను సులభంగా తీసుకెళ్లేందుకు అనుగుణంగా రూపొందించేవారు. సైనికులు చిన్న పరికరాలు, నోట్స్ వంటి వస్తువులను ఛాతీ జేబుల్లో పెట్టుకునేవారు. ఎక్కువ మంది కుడిచేతి వాటం కలిగి ఉండటంతో ఎడమ ఛాతీపై ఉన్న జేబు నుంచి వస్తువులను తీసుకోవడం సౌకర్యంగా ఉండేది.కుడిచేతి వాటం ఉన్నవారికి సౌకర్యం జేబు ఎడమ వైపున ఉండటానికి ఆచరణాత్మక కారణాలు కూడా ఉన్నాయి. కుడిచేతిని ఉపయోగించే వ్యక్తులు ఎడమ ఛాతీ వైపు ఉన్న జేబులో నుంచి వస్తువులను సులభంగా తీసుకోవచ్చు. ముఖ్యంగా నిలబడినప్పుడు లేదా నడుస్తున్నప్పుడు ఇది సౌకర్యవంతంగా ఉంటుందని భావించారు. కుడివైపు జేబు ఉంటే చేతిని అదే వైపు తీసుకెళ్లేటప్పుడు మోచేయి శరీరానికి దూరంగా వెళ్లే అవకాశం ఉంటుంది. ఎడమవైపు జేబు మాత్రం సహజమైన



చేతి కదలికకు అనుగుణంగా ఉంటుంది.మహిళల దుస్తుల్లో మాత్రం భిన్నంగా పురుషుల చొక్కాల్లో ఎడమ ఛాతీ జేబు ఒక సాధారణ డిజైన్‌గా మారగా, మహిళల దుస్తుల్లో మాత్రం ఇలాంటి నిర్దిష్టత కనిపించదు. మహిళల షర్ట్స్, బ్లౌజ్‌లలో జేబులు ఉండటం, వాటి స్థానం వంటి విషయాల్లో డిజైన్‌ను బట్టి మార్పులు కనిపిస్తాయి.ఫ్యాషన్ మారినా అలవాటు మాత్రం కొనసాగుతోంది ప్రస్తుతం ఫార్మల్, ఖరీదైన చొక్కాల్లో జేబులు లేకుండా డిజైన్ చేసే బ్రాండ్లు కూడా ఉన్నాయి. చొక్కా మరింత సింపుల్‌గా, నీట్‌గా కనిపించేందుకు జేబును తొలగిస్తున్నారు. అయితే జేబు పెట్టినప్పుడు మాత్రం ఎడమ వైపునే ఉంచడం ఇప్పటికీ సాధారణంగా కనిపిస్తుంది. అందువల్ల చొక్కా జేబు ఎడమ వైపున ఉండటం వెనుక ఒక్క కారణం మాత్రమే లేదని చెప్పవచ్చు. చరిత్ర, సైనిక దుస్తుల ప్రభావం, కుడిచేతి వాటం ఉన్నవారికి సౌకర్యం, ప్రజల అలవాటు, దుస్తుల డిజైన్ ఇవన్నీ కలిసి ఈ విధానాన్ని నేటి సాధారణ ఫ్యాషన్‌గా మార్చాయి.

# వర్షాకాలంలో గోడల బూజు, తేమ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా?

వర్షాకాలంలో చాలా ఇళ్లలో ఎదురయ్యే ప్రధాన సమస్య గోడలు తేమ పట్టడం, ప్లాస్టరింగ్ ఊడిపోవడం. గోడలలో తేమ చేరడం వల్ల ఇంటి అందం పాడవడమే కాకుండా, పెయింట్ పగుళ్లు బారినపడి పాచి, సిలింద్రాలు చేరతాయి. ఇది ఇంటి నిర్మాణాత్మక బలానికి భంగం కలిగిస్తుంది. అలాగే ఇంట్లో దుర్వాసన, శ్వాసకోశ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, గోడల సీపేజ్‌ను నివారించడానికి ప్రభావవంతమైన పరిష్కారాలను అనుసరించడం చాలా అవసరం. వర్షాకాలంలో గోడల బూజు, తేమ పట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.వర్షాకాలం రాగానే ఇళ్లలో తీవ్రంగా వేధించే సమస్యల్లో గోడల సీపేజ్, తేమ ప్రధానమైనవి. వర్షపు నీరు గోడల ద్వారా ఇంట్లోకి ఇంకిపోవడం వల్ల పెయింట్ ఊడిపోవడం, నల్లటి బూజు పడటం, దుర్వాసన రావడం జరుగుతుంది. ఇది ఇంటి లుక్‌ను పాడుచేయడమే కాకుండా, కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి కూడా హానికరం. వర్షాకాలంలో మీ ఇంటి గోడలను తేమ నుండి కాపాడుకోవడానికి అనుసరించాల్సిన ముఖ్యమైన పరిష్కారాలు ఇవే.గోడల పగుళ్లను పూడ్చడం:వర్షాలు ప్రారంభం కావడానికి ముందే ఇంటి బయటి, లోపలి గోడలను నిశితంగా పరిశీలించాలి. ఎక్కడైనా చిన్న పగుళ్లు ఉంటే వాటిని వెంటనే వాటర్‌ప్రూఫ్ పుట్టీ లేదా సిలికాన్ సీలెంట్‌తో పూర్తిగా పూడ్చివేయాలి. దీనివల్ల వర్షపు నీరు గోడల లోపలికి ఇంకకుండా నిరోధించవచ్చు.వాటర్‌ప్రూఫింగ్ పెయింట్స్, కోటింగ్స్:ఇంటి వెలుపలి గోడలకు నాణ్యత కలిగిన ఎక్స్‌టీరియర్ వాటర్‌ప్రూఫ్ పెయింట్ వేయడం చాలా ముఖ్యం. ఇవి గోడలపై ఒక రక్షణ కవచంలా పనిచేసి నీటిని లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటాయి. అలాగే, లోపలి గోడలకు డ్యాంప్ ప్రూఫ్ కోటింగ్ వాడటం వల్ల గోడలు తేమ పట్టకుండా ఉంటాయి.డ్రైనేజీ, కవర్ల నిర్వహణ:ఇంటి పైకప్పు మీద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పైకప్పు డ్రైనేజీ పైపులు అడ్డంకులు లేకుండా ఉంటే వర్షపు నీరు వేగంగా బయటకు వెళ్ళిపోతుంది. నీరు ఎక్కువ సేపు డాబాపై నిలిచిపోతే అది మెల్లగా సీలింగ్ ద్వారా కింది గోడల్లోకి ప్రవేశిస్తుంది.సరైన గాలి వెలుతురు వర్షం లేని సమయంలో కిటికీలు తెరిచి ఉంచి ఇంట్లోకి ధారాళంగా గాలి, వెలుతురు వచ్చేలా చూడాలి. గదిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఎగ్జాస్ట్ ఫ్యాన్లు లేదా డీహుమిడిఫైయర్ వాడటం వల్ల గాలిలోని తేమ తగ్గి బూజు పట్టకుండా ఉంటుంది.పైపుల లీకేజీలను సరిచేయడం ఇంటి లోపలి ప్లంబింగ్ పైపులు, బాత్‌రూమ్ లీకేజీలు ఉంటే వెంటనే వాటర్‌ప్రూఫింగ్ నిపుణులతో సరిచేయించాలి. లోపలి పైపుల లీకేజీలు కూడా గోడలపై తేమ రూపంలో ప్రత్యక్షమవుతాయి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మీ ఇంటిని సీపేజ్ సమస్య నుండి కాపాడుకోవడమే కాకుండా, గోడల ఆయుష్షును పెంచుకోవచ్చు.




# బరువు తగ్గడానికి బ్లాక్ కాఫీ తాగుతున్నారా..?

శరీర బరువును తగ్గించుకోవడానికి, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించుకోవడానికి చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే, సులభమైన గృహ చిట్కాలలో బ్లాక్ కాఫీ తాగడం ఒకటి. పాలు, చక్కెర లేకుండా కేవలం నీటితో తయారుచేసే ఈ కాఫీ నిజంగానే బరువు తగ్గించడంలో సహాయపడుతుందా? దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలు, పాటించాల్సిన నియమాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.తక్కువ కేలరీలు, జీవక్రియ పెంపు: బ్లాక్ కాఫీలో కేలరీలు దాదాపు శూన్యం. ఇందులో ఉండే కెఫిన్ శరీరంలో మెటబాలిజం రేటును పెంచుతుంది. జీవక్రియ వేగవంతం కావడం వల్ల శరీరం విశ్రాంతిగా ఉన్న సమయంలో కూడా ఎక్కువ కేలరీలను బర్న్ చేయగలుగుతుంది.క్లోరోజెనిక్ ఆసిడ్ ప్రభావం: బ్లాక్ కాఫీలో లభించే క్లోరో జెనిక్ ఆసిడ్ అనే ముఖ్యమైన కాంపౌండ్ శరీరంలో గ్లూకోజ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది.ఆకలి నియంత్రణ: బ్లాక్ కాఫీ తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది సమయానికి మించి ఆహారం తీసుకోవడాన్ని అరికడుతుంది. ముఖ్యంగా స్నాక్స్ తినే అలవాటు ఉన్నవారు ఆ సమయంలో బ్లాక్ కాఫీ తీసుకుంటే కేలరీల వినియోగం తగ్గుతుంది. వర్కౌట్ లేదా ఎక్సర్సైజ్ చేయడానికి 30 నిమిషాల ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇది స్టామినాను పెంచి, వ్యాయామం చేసే సమయంలో కొవ్వు వేగంగా కరిగేలా చేస్తుంది.ప్రయోజనాలు ఉన్నాయని అతిగా తాగకూడదు. రోజుకు 2 నుండి 3 కప్పుల బ్లాక్ కాఫీ మాత్రమే సరిపోతుంది. పడుకునే ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల నిద్రలేమి, ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. ఖాళీ కడుపుతో కాఫీ తాగినప్పుడు అసిడిటీ లేదా గ్యాస్ సమస్య వచ్చే అవకాశం ఉంది. బ్లాక్ కాఫీ బరువు తగ్గడానికి ఎంతగానో తోడ్పడుతుంది, బ్లాక్ కాఫీతో పాటు పోషకాహారం తీసుకోవడం, రోజూ సరిపడా నీళ్లు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారానే శాశ్వతంగా బరువు తగ్గవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



# రోగిలా ముఖం కప్పుకుని సర్కార్ ఆస్పత్రికెళ్లిన లేడీ ఐఏఎస్.. తనిఖీల్లో నిలువెత్తు అవినీతి బట్టబయలు! వీడియో వైరల్

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వాకంపై వరుస ఫిర్యాదులు అందడంతో రహస్యంగా తనిఖీ చేయాలని ఓ ఐఏఎస్ అధికారిణి నిర్ణయించుకున్నారు. ముఖం కప్పుకుని రోగి మాదిరిగా, ఆ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి.. ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి షాక్ ఇచ్చింది. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకెళ్తే.. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లోని దీదా మాయి ఆరోగ్య కేంద్రంలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అసౌకర్యాలపై ఆ జిల్లా కలెక్టరేట్‌కు..



లక్నో, మార్చి 13: ప్రభుత్వ ఆసుపత్రి నిర్వాకంపై వరుస ఫిర్యాదులు అందడంతో రహస్యంగా తనిఖీ చేయాలని ఓ ఐఏఎస్ అధికారిణి నిర్ణయించుకున్నారు. ముఖం కప్పుకుని రోగి మాదిరిగా, ఆ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి.. ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి షాక్ ఇచ్చింది. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకెళ్తే.. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లోని దీదా మాయి ఆరోగ్య కేంద్రంలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అసౌకర్యాలపై ఆ జిల్లా కలెక్టరేట్‌కు పలు ఫిర్యాదులు అందాయి. ఉదయం పది గంటలు దాటినప్పటికీ డాక్టర్లు అందులోబాటులో ఉండటం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆ జిల్లా డిప్యూటీ కలెక్టర్ కృతి రాజ్ నిర్ణయించారు.

ఈ క్రమంలో ఐఏఎస్ అధికారి కృతి రాజ్ బుధవారం (మార్చి 13) రోగి మాదిరి ముసుగు ధరించి ఆసుపత్రికి వెళ్లి.. అక్కడ డాక్టర్ చెకప్‌కు వెళ్లారు. అయితే డాక్టర్ ప్రవర్తన సరిగా లేకపోవడాన్ని అధికారిణి కృతి గ్రహించారు. అంతేకాకుండా అక్కడ ఆసుపత్రి మెడికల్ స్టాక్ స్టోర్‌లో చాలా మందులు గడువు ముగిసినవి ఉన్నట్లు గుర్తించారు. హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేయగా రిజిస్టర్‌లో కొందరి సంతకాలు ఉన్నా.. ఆ సిబ్బంది అక్కడ లేకపోవడం, విధుల్లో ఉన్న సిబ్బంది సేవల తీరు సరిగా లేకపోవడాన్ని ఆమె గుర్తించి, ఆగ్రహించారు. అసుపత్రి కూడా అపరిశుభ్రంగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

తనిఖీ అనంతరం ఐఏఎస్ అధికారిణి కృతి మీడియాతో మాట్లాడుతూ.. కుక్క కాటుకు ఇంజెక్షన్ వేయడానికి ఉదయం 10 గంటల తర్వాత కూడా డాక్టర్ అందుబాటులో లేనట్లు దిదా మాయి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి నాకు ఫిర్యాదు అందింది. నేను ముసుగులో అక్కడికి వెళ్ళాను. డాక్టర్ వద్దకు వెళ్లగా అతని ప్రవర్తన సరిగా లేదు. అంతేకాకుండా స్టాక్‌లో ఉన్న చాలా ఔషధాల గడువు ముగిసి ఉన్నాయి. పరిశుభ్రత కూడా సక్రమంగా నిర్వహించట్లేదని' అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిపై త్వరలో నివేదిక పంపుతానని వెల్లడించారు.

కాగా, ఐఏఎస్ అధికారిణి కృతి ముఖానికి ముసుగు వేసుకుని, సాధారణ రోగి మాదిరిగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన వీడియో క్లిప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మాజీ యుపీ సీఎం అఖిలేష్ యాదవ్ ఎస్‌డిఎమ్ తనిఖీ నిర్వహిస్తున్న ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. యూపీలో వైద్య మౌలిక సదుపాయాల స్థితిని ఎద్దేవా చేస్తూ బీజేపీ నేతృత్వంలోని యోగి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. ఈ ఆకస్మిక తనిఖీ తర్వాత ఐఏఎస్ అధికారిని బదిలీ అయ్యే అవకాశం ఉందని అఖిలేష్ యాదవ్ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ వైద్య వ్యవస్థను తెరపైకి తెచ్చిన సాహసోపేతమైన మహిళా అధికారి జాగ్రత్తగా ఉండాలని, మందులు లేకుండా నడుస్తున్న రాష్ట్ర వైద్య వ్యవస్థలో అవినీతి వెలుగులోకి తీసుకొచ్చిన ఐఏఎస్ అధికారిని కృతిపై బదిలీ వేటు పడే అవకాశం ఉందన్నారు. కాలం చెల్లిన మందులతో రోగులను నయం చేస్తామని హామీ ఇచ్చే బీజేపీ ప్రభుత్వ హయాం గడువు దగ్గర పడిందని యోగి సర్కార్‌పై మండిపడ్డారు.

# చెన్నైలో దారుణం.. ఎక్స్ ట్రా సాంబార్ ఇవ్వకపోవడంతో హోటల్ సూపర్ వైజర్ హత్య



మనుషుల్లో మానవత్వం చనిపోతుంది. చిన్న చిన్న విషయాలకే గొడవలు పడుతూ ప్రాణాలు తీస్తున్నారు. ఓ హోటల్ లో ఎక్స్ ట్రా సాంబర్ ఇవ్వకపోవడంతో సూపర్ వైజర్ ను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటన చెన్నైలోని జరిగింది. మంగళవారం రాత్రి పల్లవరం సమీపంలోని పమ్మల్ మెయిన్ రోడ్డులోని ఓ ప్రముఖ రెస్టారెంట్ లో అదనపు సాంబార్ అడిగినందుకు జరిగిన గొడవలో హోటల్ సూపర్ వైజర్ (29)ను తండ్రీకొడుకులు హత్య చేశారు. వివరాల్లోకి వెళ్తే..

అనగపుత్తూరులోని పరిగర్ కు చెందిన శంకర్ (55), అతని కుమారుడు అరుణ్ కుమార్ (30) ఇడ్లీ కోసం హోటల్ కు వెళ్లారు. ఆర్డర్ రాగానే వారిద్దరూ తమకు అదనంగా సాంబార్ ప్యాకెట్ ఇవ్వాలని సిబ్బందిని కోరారు.

అయితే అదనపు సాంబారు ప్యాకెట్ ఇవ్వలేమని సిబ్బంది చెప్పారు. ఆ తర్వాత వాగ్వాదం తర్వాత ఇద్దరూ అక్కడ్నుంచి వెళ్లిపోయారు. పార్కింగ్ స్థలంలో వెంటనే తమ వాహనాన్ని తీసుకెళ్లాలని కోరడంతో ఇద్దరూ సెక్యూరిటీపై దాడి చేయడం ప్రారంభించారు. అయితే ఈ సంఘటనను గమనించిన సూపర్ వైజర్ అరుణ్ సంఘటనా స్థలానికి వెళ్లి సెక్యూరిటీపై దాడి చేయడం ఆపాలని కోరారని, అయితే అరుణ్ కుమార్ అరుణ్ తల, నుదుటి, మెడపై దాడి చేసి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే గమనించి జీజీహెచ్ కు తరలించగా అప్పటికే అరుణ్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న శంకర్ నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని శంకర్, అరుణ్ కుమార్ లను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సూపర్ వైజర్ తంజావూరుకు చెందినవాడని, అతను చెన్నైకి వచ్చి గత కొన్నేళ్లుగా రెస్టారెంట్ లో పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు. గత ఏడాది అరుణ్ తన ప్రియురాలు పవిత్రను వివాహం చేసుకుని పొదిచలూరులో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ప్రస్తుతం ఈ ఘటన సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

# ఖరీదైన కారులో చెలరేగిన మంటలు.. దగ్ధమైన బీఎండబ్ల్యూ

ఖరీదైన కారులో చెలరేగిన మంటలు.. దగ్ధమైన బీఎండబ్ల్యూ హైదరాబాద్ మింట్ కాంపౌండ్ సమీపంలో కారులో మంటలు చలరేగాయి. తెలంగాణ సచివాలయానికి వెనుక విశాలమైన



ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బుధవారం నిలిపి ఉన్న బీఎండబ్ల్యూ కారులో మంటలు చెలరేగాయి. మంటలను ఆర్పేందుకు ముందుగా జీహెచ్‌ఎంసీ సిబ్బంది తమ వాటర్ ట్యాంకుతో రంగంలోకి దిగారు. ఆ తరువాత అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దాదాపు అరగంట సేపు శ్రమించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు జీహెచ్‌ఎంసీ, ఫైర్ సిబ్బంది. మంటలు ఆర్పే క్రమంలో దట్టమైన పొగ కమ్ముకుంది. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్‌లోని మింట్ కాంపౌండ్ సమీపంలో ఆగి ఉన్న ఖరీదైన కారులో మంటలు చెలరేగాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ నేవీ బ్లూ రంగులోని ఖరీదైన కారు ఎవరిది అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ప్రమాదానికి గురైన వెంటనే జీహెచ్‌ఎంసీ సిబ్బంది స్పందించడంతో చుట్టుపక్కల ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా నియంత్రించగలిగారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.




# జేబులు ఖాళీ చేసే వెంటిలేటర్ మాఫియాకు చెక్! కేంద్ర ఆరోగ్య శాఖ కొత్త రూల్స్ ఇవే.. సామాన్యులకు రక్షణ!




ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స అంటేనే సామాన్యులకు గుండె కోత. ముఖ్యంగా వెంటిలేటర్ పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేసి రోగుల కుటుంబాలను దోచుకుంటున్న ఘటనలు మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. అయితే, ఈ అరాచకానికి అడ్డుకట్ట వేస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆసుపత్రి యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా వెంటిలేటర్లు వాడటం, అపారదర్శక బిల్లులు వేయడం సాధ్యం కాదు. రోగి కుటుంబ సభ్యుల ముందస్తు అనుమతి లేకుండా వెంటిలేటర్ చికిత్స ప్రారంభిస్తే.. ఆ బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

వైద్యం వ్యాపారంగా మారుతున్న తరుణంలో, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సామాన్యులకు ఊరటనిచ్చే కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. వెంటిలేటర్ అనేది ప్రాణాలను రక్షించే పరికరం కావాలి కానీ, ఆసుపత్రికి ఆదాయం తెచ్చే సాధనం కాకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అనవసరంగా చికిత్స కాలాన్ని పొడిగించడం, ఖర్చుల విషయంలో కుటుంబ సభ్యులను చీకటిలో ఉంచడం వంటి ఫిర్యాదులపై డైరెక్టరేట్ జనరల్ అఫ్ హెల్త్ సర్వీసెస్ (ఁ+ూ) సీరియస్ అయింది. రోగి హక్కులను కాపాడుతూ జారీ అయిన ఈ కొత్త రూల్స్ ఏంటో చూద్దాం.

ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స వ్యయంపై పెరుగుతున్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ కొత్త నిబంధనలను రూపొందించింది. జవాబుదారీతనం, నీతిని పెంచడమే లక్ష్యంగా ఇవి జారీ అయ్యాయి.

కొత్త మార్గదర్శకాలలోని ముఖ్యాంశాలు:

ముందస్తు అనుమతి తప్పనిసరి: రోగి పరిస్థితిని బట్టి వెంటిలేటర్‌పై ఉంచే ముందు కుటుంబ సభ్యులకు పూర్తి వివరాలు తెలియజేయాలి. పరిస్థితి నివేదికను చూపి, వ్రాతపూర్వక అనుమతి పొందిన తర్వాతే చికిత్స ప్రారంభించాలి.

బిల్లు చెల్లించనవసరం లేదు: ఒకవేళ ఆసుపత్రి యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా లేదా అనుమతి లేకుండా వెంటిలేటర్ వాడితే, ఆ ఖర్చును చెల్లించాల్సిన బాధ్యత రోగి కుటుంబంపై ఉండదు.

స్పష్టమైన కారణం ఉండాలి: శ్వాసకోశ వైఫల్యం, గుండెపోటు, తీవ్రమైన గాయాలు వంటి నిర్దిష్ట కారణాల వల్ల మాత్రమే వెంటిలేటర్ వాడాలి. కేవలం బిల్లు పెంచడానికి దీనిని ఉపయోగించకూడదు.

వ్యవధి పొడిగింపు: ఒకవేళ చికిత్స సమయాన్ని పొడిగించాల్సి వస్తే, దానికి గల కారణాలను వివరిస్తూ కుటుంబం నుండి మళ్లీ కొత్తగా అనుమతి తీసుకోవాలి. సాధ్యమయ్యే ఖర్చుపై ముందే స్పష్టత ఇవ్వాలి.

సమీక్ష కమిటీలు: 14 రోజుల కంటే ఎక్కువ కాలం వెంటిలేటర్ వాడాల్సి వస్తే, ఆసుపత్రిలో ప్రత్యేక ఆడిట్, సమీక్ష కమిటీల ద్వారా పర్యవేక్షణ ఉండాలి. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి.

ఢిల్లీ ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ వంటి ప్రతిష్ఠాత్మక ఆసుపత్రుల వైద్యులతో కూడిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ మార్పులు అమలులోకి వచ్చాయి.

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలకు ముందు రెచ్చిపోతున్న మూకలు.. మరో హిందువు దారుణ హత్య

బంగ్లాదేశ్‌లో మరో హిందువు దారుణహత్యకు గురయ్యాడు. రెండు రోజుల క్రితం దుండగుల దాడిలో గాయపడ్డ బెంగాలీ హిందూ వ్యాపారవేత్త ఖోకోన్ దాస్ (50) చికిత్స పొందుతూ ఆస్పత్రిలో చనిపోయారని స్థానిక మీడియా నివేదించింది. ఇప్పటివరకు వరుసగా ముగ్గురు హిందువుల హత్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఢాకాలో విద్యార్థి సంఘం నేత ఉస్మాన్ హాదీ హత్య తరువాత వరుసగా హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి.



బంగ్లాదేశ్‌లో మరో హిందువు దారుణహత్యకు గురయ్యాడు. రెండు రోజుల క్రితం దుండగుల దాడిలో గాయపడ్డ బెంగాలీ హిందూ వ్యాపారవేత్త ఖోకోన్ దాస్ (50) చికిత్స పొందుతూ ఆస్పత్రిలో చనిపోయారని స్థానిక మీడియా నివేదించింది. డిసెంబర్ 31న బంగ్లాదేశ్‌లోని షరియత్‌పూర్ జిల్లాలో దుకాణం యజమాని అయిన దాస్ ఇంటికి తిరిగి వస్తుండగా కత్తితో పొడిచి, కొట్టి, పెట్రోల్ పోసి నిప్పంటించారు. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. తరువాత తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఢాకా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.. ఇంతలో పరిస్థితి విషమించడంతో అతను మరణించాడని కుటుంబసభ్యులు తెలిపారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. తమకు న్యాయం కావాలని కోరారు.

విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇది బంగ్లాదేశ్‌ను రాజకీయ గందరగోళంలోకి నెట్టివేసింది.. ఫిబ్రవరి 2026 సార్వత్రిక ఎన్నికలకు ముందు హింసాత్మక నిరసనలు, భారత వ్యతిరేక భావన పెరిగింది. ఇదే క్రమంలో దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. తరువాత రం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన కూడా చనిపోయాడు. కనోయిర్ యూనియన్ పరిధిలోని తిలోయ్ గ్రామంలో జరిగిన ఈ సంఘటన, బంగ్లాదేశ్‌లో మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన దాడుల్లో ఒకటి.. గత రెండు వారాల్లో హిందువుపై జరిగిన నాలుగో దాడి ఇదని స్థానిక మీడియా తెలిపింది.

బీజేపీ ఆగ్రహం..

ఈ దాడి భారతదేశంలో రాజకీయ ప్రతిచర్యలను రేకెత్తించింది.. భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ యూనిట్ ఈ హత్యను బెంగాలీ హిందువులపై విస్తృత హింసలో భాగంగా పేర్కొంది. శ లో పోస్ట్ చేసిన బీజేపీ పార్టీ, బంగ్లాదేశ్‌లో దీపు చంద్ర దాస్ హత్య తర్వాత ఖోకోన్ దాస్ మరణం సంభవించిందని పేర్కొంది.. 2023లో ముర్షిదాబాద్‌లో హరగోబింద దాస్, చందన్ దాస్ హత్యలతో సహా పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సంఘటనలతో పోల్చింది.

ఈ ప్రాంతం అంతటా బెంగాలీ హిందువులపై దాడులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని బిజెపి ఆరోపించింది.

హాది మరణం..

హాది మరణం భారతదేశానికి అనుకూలంగా భావించే ప్రధాన వార్తాపత్రిక కార్యాలయాలపై దాడులకు దారితీసింది.. భారత దౌత్య కార్యాలయాల సమీపంలో కూడా దాడులు జరిగాయి. భద్రతా సమస్యల దృష్ట్యా భారతదేశం బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో తన వీసా కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయవలసి వచ్చింది. 2026 ఫిబ్రవరిలో జరగనున్న జాతీయ ఎన్నికలకు ముందు బంగ్లాదేశ్ లో హింసలు చెలరేగడంపై పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

పోలీసులకు బెదిరింపులు, హిందూ అధికారి హత్యపై వైరల్ వీడియో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది

జూలై 2024 తిరుగుబాటుగా అభివర్ణించిన సమయంలో బంగ్లాదేశ్ యువ నాయకుడు ఒకరు హిందూ పోలీసు అధికారి హత్య గురించి గొప్పగా చెప్పుకుంటూ, చట్ట అమలు అధికారులను బహిరంగంగా బెదిరించడం చూసిన తర్వాత సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో ఆగ్రహాన్ని రేకెత్తించింది.

ఈ వీడియోను శలో పరిశోధనాత్మక జర్నలిస్ట్, రచయిత సాహిదుల్ హసన్ ఖోకోన్ షేర్ చేశారు.. అతను స్పీకర్‌ను హబీగంజ్ జిల్లాకు చెందిన విద్యార్థి సమన్వయకర్తగా గుర్తించాడు.

ఆ క్లిప్‌లో, ఆ యువకుడు పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అధికారిని బెదిరిస్తూ, స్టేషన్‌కు నిప్పు పెడతామని హెచ్చరిస్తున్నట్లు వినిపిస్తోంది. "జూలై ఉద్యమం" అని పిలవబడే సమయంలో, నిరసనకారులు ఇప్పటికే బనియాచాంగ్ పోలీస్ స్టేషన్‌ను తగలబెట్టారని అతను పేర్కొన్నాడు.

సబ్-ఇన్‌స్పెక్టర్ సంతోష్ భాభు హత్యను ప్రస్తావిస్తూ, "మేము హిందూ అధికారి ా× సంతోష్‌ను తగలబెట్టాము" అని ఆ యువకుడు ఒక భయంకరమైన వాదన చేస్తాడు. అతను పోలీస్ స్టేషన్ లోపల కూర్చుని కనిపించినప్పటికీ, అతను స్పష్టంగా భయం లేదా పశ్చాత్తాపం లేకుండా ఆ ప్రకటన చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఇలాంటి ఘటనలు హిందువులు, మైనార్టీల భద్రతపై ఆందోళనకు దారితీశాయి..

## భారీ తగ్గింపుతో రిఫ్రిజిరేటర్లు.. ఈఎంఐ నెలకు కేవలం రూ.601

మీరు రిఫ్రిజిరేటర్ కొనాలనుకుంటే ఇది మంచి అవకాశం. ఈ రోజుల్లో మీరు అమెజాన్-ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో వీటిని చౌకగా పొందవచ్చు. మీరు కొన్ని నెలల తర్వాత ఈ రిఫ్రిజిరేటర్లను కొనుగోలు చేస్తే, అవి మీకు ఖరీదైనవి కావచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డీల్‌లను త్వరగా సద్వినియోగం చేసుకోండి. తక్కువ ధరల్లోనే రిఫ్రిజిరేటర్‌లను కొనుగోలు చేయవచ్చు..



వేసవి కాలం వచ్చేసింది. ప్రతి ఇంట్లో చల్లటి నీరు, ఐస్ అవసరం పెరుగుతుంది. చాలా మంది తమ ఇంటికి కొత్త రిఫ్రిజిరేటర్ కొనాలని ఆలోచిస్తుంటారు. తక్కువ ధరల్లో మంచి ఫ్రిజ్‌ను కొనుగోలు చేయవచ్చు. మీరు కేవలం రూ.601 నెలవారీ %EMI% రిఫ్రిజిరేటర్‌ను కొనుగోలు చేయవచ్చు.

గోద్రేజ్ 180

మీరు ఈ ఫ్రిజ్‌ని డిస్కౌంట్‌తో కేవలం రూ. 12,390 కి లభిస్తుంది. కానీ మీ దగ్గర ఒకేసారి మొత్తం చెల్లించడానికి బడ్జెట్ లేకపోతే చింతించకండి. మీరు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో ఎటువంటి ఖర్చు లేని ఎంపికను కూడా పొందవచ్చు. ఇది 2 స్టార్ ఫ్రిజ్. మీరు ఈ ఫ్రిజ్‌పై బ్యాంక్ ఆఫర్‌ల ప్రయోజనాన్ని కూడా పొందుతారు. దీనిలో మీరు రూ.1,239 తగ్గింపు పొందవచ్చు.

వర్ల్‌పూల్ రిఫ్రిజిరేటర్లు:

మీరు ఈ రిఫ్రిజిరేటర్‌ను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ రెండింటిలోనూ తగ్గింపుతో పొందవచ్చు. మీరు దీన్ని అమెజాన్‌లో 27 శాతం తగ్గింపుతో కేవలం రూ. 12,790 కి పొందవచ్చు. మీరు దీన్ని %EMI% లో కొనుగోలు చేస్తే, మీరు నెలవారీ వాయిదాగా రూ. 620 చెల్లించాలి.

హైయర్ ఎరుపు రంగు ఫ్రిజ్:

మీరు ఈ ఫ్రిజ్‌ను కూడా తగ్గింపుతో పొందవచ్చు. మీరు దీన్ని డిస్కౌంట్‌తో రూ.10,990 కు కొనుగోలు చేయవచ్చు. దీని ప్రారంభ నో కాస్ట్ రూ.533 అవుతుంది. ఇది సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్. ఇది కాకుండా మీరు ఇంకా చాలా సామర్థ్య ఎంపికలను పొందవచ్చు. అమెజాన్ కాకుండా మీరు ఫ్లిప్‌కార్ట్, విజయ్ సేల్స్, క్రోమాలో ప్లాట్‌ఫామ్ డిస్కౌంట్లు, బ్యాంక్ ఆఫర్‌లను కూడా పొందవచ్చు. మీరు ఈ ఉత్పత్తులపై ఎక్స్ఛేంజ్ ఆఫర్ ప్రయోజనాన్ని పొందలేరు.

## వ్యాపారులకు షాకివ్వనున్న ప్రభుత్వం.. ఇక %UPI, RuPay% లావాదేవీలపై ఛార్జీలు!

డిజిటల్ చెల్లింపు పరిశ్రమలో మర్చంట్ డిస్కౌంట్ రేట్ అనేది కస్టమర్లు తనకు చేసే రియల్ టైమ్ చెల్లింపు కోసం ఒక వ్యాపారి లేదా దుకాణదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూపీఐ, %=భూఖఎ% డెబిట్ కార్డ్ చెల్లింపులపై ఎటువంటి ఎండీఆర్ వర్తించదు. ఈ చెల్లింపులు నేషనల్ పేమెంట్స్..

%యూపీఐ విషయంలో కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోంది. యూపీఐపై %వీణ= (వీవతీఎఞ్ఘుత్ ఙఱఅంఎశీబత్ =ఞ్వ%)ఛార్జీని తిరిగి అమలు చేయడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ ఛార్జీని యూపీఐ పై మాత్రమే కాకుండా డెబిట్ కార్డులపై కూడా విధించడానికి సిద్ధమవుతోంది. ఇది జరిగితే, డిజిటల్ చెల్లింపులు ప్రభావితం కావచ్చు. ఈ ఛార్జీని ప్రభుత్వం 2022 సంవత్సరంలో మాఫీ చేసింది. కానీ, ఇప్పుడు పెద్ద వ్యాపారులు దానిని భరించగల సామర్థ్యం ఉందని ఫిన్‌టెక్ కంపెనీలు చెబుతున్నాయి. అందుకే అటువంటి వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేటు (%వీణ=%) వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని విశ్వసనీయ సమాచారం.




యూపీఐ లావాదేవీలు వేగంగా పెరుగుతున్నాయి. అందువల్ల, పెద్ద వ్యాపారులు కూడా కొంత ఖర్చులను భరించాలని ప్రభుత్వం కోరుకుంటోంది. 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌లో ప్రభుత్వం చెల్లింపు సబ్సిడీని రూ.3,500 కోట్ల నుండి రూ.437 కోట్లకు తగ్గించింది. దీని కారణంగా బ్యాంకులు నష్టపోతున్నాయి. 2022 సంవత్సరానికి ముందు వ్యాపారి కొంత రుసుము చెల్లించాల్సి వచ్చింది. దీనిని మర్చంట్ డిస్కౌంట్ రేటు (%వీణ=%) అని పిలుస్తారు. లావాదేవీ చేయడానికి బదులుగా ఈ రుసుమును బ్యాంకుకు ఇచ్చారు.

పెద్ద వ్యాపారాలకు ఎదురుదెబ్బ

మీడియా నివేదికల ప్రకారం, బ్యాంకులు ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన ఇచ్చాయని ఒక బ్యాంకర్ చెప్పారని బ్యాంకర్లు చెబుతున్నారు. వార్షిక %+ఙ% టర్నోవర్ రూ. 40 లక్షల కంటే ఎక్కువ ఉన్న వ్యాపారులకు %వీణ=% వర్తింపజేయాలని సూచించింది. ప్రభుత్వం టైర్డ్ ప్రైసింగ్ వ్యవస్థను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ వ్యవస్థ కింద పెద్ద వ్యాపారులు అధిక ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో చిన్న వ్యాపారులు తక్కువ రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. యూపీఐ ఎండీఆర్ విధించాలనే ప్రతిపాదనను పరిశ్రమ బ్యాంకులు కేంద్ర ప్రభుత్వానికి పంపాయి. ఇప్పుడు ఈ విషయాన్ని ఆ శాఖ పరిశీలిస్తోంది. ఇది జరిగితే ఎండీఆర్ మరోసారి తిరిగి వస్తుంది.

ఎండీఆర్ అంటే ఏమిటో తెలుసా?

డిజిటల్ చెల్లింపు పరిశ్రమలో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (%వీణ=%) అనేది కస్టమర్లు తనకు చేసే రియల్ టైమ్ చెల్లింపు కోసం ఒక వ్యాపారి లేదా దుకాణదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూపీఐ, %=భూఖఎ% డెబిట్ కార్డ్ చెల్లింపులపై ఎటువంటి ఎండీఆర్ వర్తించదు. ఈ చెల్లింపులు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%) ద్వారా సులభతరం చేస్తాయి. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఈ లావాదేవీలపై కూడా వ్యాపారి ఛార్జీలు విధించడానికి సన్నాహాలు చేస్తోంది.

ఫిబ్రవరిలో 1,611 కోట్ల %ఖూ×% లావాదేవీలు

ఫిబ్రవరి 2025లో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (%ఖూ×%) ద్వారా 1611 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఈ కాలంలో మొత్తం రూ.21.96 లక్షల కోట్ల బదిలీ జరిగింది. వార్షిక ప్రాతిపదికన లావాదేవీల సంఖ్య 33 శాతం పెరిగింది.

## బ్యాంకు రుణాలకు ఇదే మంచి సమయం.. భారీగా తగ్గిన వడ్డీరేట్లు

ప్రజలకు ఏ విధమైన ఆర్థిక అవసరాలు వచ్చినా మొదటిగా బ్యాంకులకు వెళతారు. వాటి నుంచి రుణాలు తీసుకుని తమ అవసరాలను తీర్చుకుంటారు. అత్యవసర ఖర్చులు, స్థిరాస్తి, ఇల్లు, వాహనాల కొనుగోలు, వ్యాపారం ప్రారంభించడం తదితర వాటి కోసం రుణాలను తీసుకుంటారు. ఇలాంటి రుణగ్రహీతలందరికీ రిజర్వ్ బ్యాంకు ఇండియా (ఆర్ బీఐ) శుభవార్త చెప్పింది.

ఆర్‌బీఐ రెపోరేటు తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో అన్ని బ్యాంకులు దాన్ని అమలు చేస్తున్నాయి. దీనివల్ల ఇప్పటికే రుణాలు తీసుకున్నవారితో పాటు కొత్తగా తీసుకునేవారికీ వడ్డీరేటు తగ్గుతుంది. ఈ నేపథ్యంలో వ్యక్తిగత, హౌసింగ్ రుణాలపై వివిధ బ్యాంకులు వసూలు చేస్తున్న వడ్డీరేట్ల వివరాలు ఇలా ఉన్నాయి. దేశంలోని వాణిజ్య బ్యాంకులకు ఆర్ బీఐ రుణాలను మంజూరు చేస్తుంది. వాటికి విధించే వడ్డీరేటునే రెపోరేటు అంటారు. ఈ రేటు పెరిగితే బ్యాంకులు తమ వడ్డీరేటును పెంచుతాయి. రెపోరేటు తగ్గితే వడ్డీరేటు కూడా తగ్గుతుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రిజర్వ్ బ్యాంకు రెపోరేటును తగ్గించింది. మార్కెట్ లో నగదు ప్రవాహాన్ని నియంత్రణ చేయడానికి ఈ నిర్ణయం తీసుకుంది.



వ్యక్తి గత రుణాలు

రెపోరేటు 6.25 శాతానికి వచ్చిన తర్వాత వివిధ బ్యాంకులు వ్యక్తిగత రుణాలకు వడ్డీరేటును తగ్గించాయి.

పంజాబ్ నేషనల్ బ్యాంకులో సవరించిన వడ్డీరేట్లు ఫిబ్రవరి 12 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ బ్యాంకు రూ.20 లక్షల వరకూ వ్యక్తిగత రుణం అందజేస్తోంది. వడ్డీరేటు 11.25 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఖాతాదారులు భౌతికంగా బ్యాంకును సందర్శించకుండానే, పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేకుండానే రుణం పొందవచ్చు.

బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో ప్రస్తుతం 10 శాతం వడ్డీరేటుకు వ్యక్తిగత రుణాలను అందజేస్తున్నారు.

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఫిబ్రవరి 11 నుంచి కొత్త వడ్డీరేట్లు అమలవుతున్నాయి. కేవలం 11.50 శాతం వడ్డీని మాత్రమే వసూలు చేస్తున్నారు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 12.75 శాతం, హెచ్‌ఎస్బీసీ బ్యాంకులో 10.15 నుంచి 16 శాతం, హెచ్డీఎఫ్సీ బ్యాంకులో 10.85 నుంచి 21 శాతం వసూలు చేస్తున్నారు.

హౌసింగ్ రుణాలు

హౌసింగ్ రుణాల వడ్డీరేటు కూడా తగ్గుదలను చవి చూసింది. రిజర్వ్ బ్యాంకు ఆదేశాలపై ఇప్పటికే కడుతున్న ఈఎంఐల మొత్తం తగ్గుతుంది. లేకపోతే ఈ మొత్తాన్ని అలాగే ఉంచి కాలవ్యవధిని తగ్గిస్తారు. కొత్తగా తీసుకునే వారికి సవరించిన వడ్డీరేట్లపై రుణాలు మంజూరు చేస్తారు.

బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర తన హౌసింగ్ రుణాల వడ్డీరేటును 8.10 శాతానికి తగ్గించింది. అలాగే వీటితో పాటు కారు రుణాలపై ప్రాసెసింగ్ ఫీజులను మాఫీ చేసింది.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా 8.25 శాతం వడ్డీరేటుతో హౌసింగ్ రుణాలను మంజూరు చేస్తుంది.

పీఎన్ బీ లో 8.15 శాతం వడ్డీకి హౌసింగ్ రుణాలను మంజూరు చేస్తున్నారు.

కెనరా బ్యాంకులో 8.15 శాతం వడ్డీని వసూలు చేస్తున్నారు.

కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐడీఎఫ్ సీ హోమ్ లోన్, యాక్సిస్ బ్యాంకులు సుమారు 8.75 శాతం విధిస్తున్నారు.

# బిజినెస్

## పెరిగిన మొబైల్ సబ్‌స్క్రైబర్లు.. మొదటి స్థానంలో ఏది? ట్రాయ్ రిపోర్ట్!

దేశంలో మొత్తం టెలిఫోన్ చందాదారుల సంఖ్య స్వల్పంగా పెరిగి 118.99 కోట్లకు చేరుకుంది. దీనిలో జియో మొబైల్, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, వోడాఫోన్ ఐడియాల ఏయే స్థానాల్లో ఉన్నాయో టెలికాం నియంత్రణ సంస్థ %ు=ూ×% మంగళవారం వెల్లడించింది. గత సంవత్సరం చివరి నెలలో జియో నెట్‌వర్క్‌లో భారీగా చేరారు..

గత కొన్ని నెలలుగా తగ్గుతూ వచ్చిన మొబైల్ సబ్‌స్క్రైబర్లు స్వల్పంగా పెరిగారు. డిసెంబర్ నెల చివరినాటికి స్వల్పంగా పెరిగి 118.99 కోట్లకు చేరుకున్నట్లు టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. టెలికం దిగ్గజం జియోకు ఈసారి భారీ ఊరట లభించింది. గత సంవత్సరం నవంబర్ నెల చివరినాటికి 118.77 కోట్లుగా ఉండగా, వీరిలో పట్టణప్రాంతాల్లో ఉన్న మొబైల్ సబ్‌స్క్రైబర్లు 65.98 కోట్లు ఉన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 52.72 కోట్లు ఉన్నారు.

అలాగే వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు 114.86 కోట్ల నుంచి 115.06 కోట్లకు పెరిగినట్లు ట్రాయ్ వెల్లడించింది. గత సంవత్సరం చివరి నెలలో జియో నెట్‌వర్క్‌లోకి 39.06 లక్షల మంది చేరగా, ఎయిర్‌టెల్‌లోకి 10.33 లక్షల మంది జతయ్యారు. కానీ వొడాఫోన్ ఐడియా 17.15 లక్షల మంది వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. అలాగే ప్రభుత్వ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ 3.16 లక్షల మంది, ఎంటీఎన్ఎల్ 8.9 లక్షల మందిని కోల్పోయాయి.



లయన్స్ జియో ఇన్ఫోకామ్ 47.65 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లతో అగ్రస్థానంలో ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ 28.93 కోట్ల మంది, వొడాఫోన్ ఐడియా 12.63 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## ఈ 5 పోస్టాఫీసు పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తే రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా!

వివిధ బ్యాంకులలో అమలువుతున్న ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలపై ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతారు. ఎలాంటి రిస్క్ లేకుండా నిర్ణీత కాలానికి వడ్డీని అందించే ఆ పథకాలలో డబ్బులను ఇన్వెస్ట్ చేయడానికి ఇష్టపడతారు. సీనియర్ సిటిజన్లతో పాటు సాధారణ ఖాతాదారులు సైతం వీటిలో పెట్టుబడి పెడతారు. అయితే ఎఫ్ డీలపై అందించే వడ్డీరేటును గమనించుకోవడం చాలా అవసరం.




ఇటీవల రిజర్వ్ బ్యాంకు రెపోరేటును తగ్గించింది. దానికి అనుగుణంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు తమ రుణాలపై వడ్డీలను కుదించాయి. దానితో పాటు ఎఫ్ డీలపై వడ్డీరేట్లు కూడా తగ్గిపోయాయి. కానీ కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు (ఎఫ్ఎఫ్ బీ) మాత్రం ఏడాదికి 9 శాతం వరకూ వడ్డీరేటును అమలు చేస్తున్నాయి. వాటి వివరాలు, వడ్డీరేట్లను తెలుసుకుందాం. పేద, తక్కువ వర్గాల ప్రజలకు ప్రాథమిక బ్యాంకింగ్ సేవలు అందించడం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు(ఎస్ఎఫ్ బీ) ప్రధాన కర్తవ్యం. అందుకోసం రిజర్వ్ బ్యాంకు వీటిని ఏర్పాటు చేసింది. చిన్న పరిశ్రమలు, చిన్న సన్నకారు రైతులు, చిన్న వ్యాపార యూనిట్లు, అసంఘటిత రంగంలో పనిచ్చేసే వారు వీటి ద్వారా సేవలు పొందుతారు. ఎస్ఎఫ్ బీలు కూడా ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలను అమలు చేస్తున్నాయి. ఏడాది కాలపరిమితికి ఎఫ్ డీలపై అత్యధిక వడ్డీరేటు అందిస్తున్నాయి.

యూనిటీ స్మాల్ ఫైనాన్స్, నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులలో ఎఫ్ డీలపై అత్యధిక వడ్డీరేటు అమలవుతోంది. యూనిటీ బ్యాంకులో 1001 రోజులకు ఏడాదికి 9 శాతం వడ్డీరేటు ఉంది. మామూలుగా ఏడాదికి 7.85 శాతం అందజేస్తోంది. నార్త్ ఈస్ట్ బ్యాంకులో 18 నెలల ఒక్క రోజు నుంచి 36 నెలల కాలపరిమితికి 9 శాతం వడ్డీ లభిస్తుంది. ఏడాది స్థిర డిపాజిట్లపై 7 శాతం ఇస్తున్నారు.

సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఐదేళ్ల కాలపరిమితికి ఏడాది 8.6 శాతం, ఏడాదికి అయితే 8.25 శాతం వడ్డీ అందిస్తున్నారు.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 2 నుంచి 3 సంవత్సరాలు లేదా 1500 రోజుల డిపాజిట్లకు ఏడాదికి 8.5 శాతం వడ్డీ ఉంటుంది. ఇక ఏడాదికి 8 శాతం అమలు చేస్తున్నారు.

ఈఎస్ఏఎఫ్ బ్యాంకులో 888 రోజులకు అత్యధికంగా 8.38 శాతం వడ్డీని అందిస్తారు. కానీ ఏడాదికి అయితే 6 శాతం ఉంటుంది.

ఈక్విటాస్ బ్యాంకులో 888 రోజులకు 8.25 శాతం, ఏడాదికి 8.1 శాతం వడ్డీని అమలు చేస్తున్నారు.

జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఏడాది నుంచి మూడేళ్లకు 8.25 శాతం ఇస్తారు.

ఉజ్జీవన్ బ్యాంకులో 18 నెలలకు 8.25 శాతం, ఏడాదికి డిపాజిట్లకు 8.1 శాతం అమలవుతుంది.

దేశంలోని ఇతర బ్యాంకుల మాదిరిగా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులను రిజర్వ్ బ్యాంకు నియంత్రిస్తుంది. కాబట్టి సురక్షితంగానే ఉంటాయని చెప్పవచ్చు. అలాగే డిపాజిట్ ఇన్స్యూరెన్స్, క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) పరిధిలో ఉంటాయి.

## మీ పాత కారు అమ్మేస్తున్నారా? మంచి ధర రావాలంటే ఈ ట్రిక్స్ మీ కోసం!

ఎవరైనా పాత కారును అమ్ముతున్నారంటే మంచి ధర రావాలనే చూస్తారు. అలాగే కొనేవారు కూడా తక్కువ ధరల్లో సెకండ్ హ్యాండ్ కారు దొరలని కోరుకుంటారు. అయితే మీరు మీ పాత కారును అమ్ముతుంటే.. అదికూడా మంచి ధర రావాలంటే కొన్ని ట్రిక్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తే పాతకారుకు మంచి ధర వస్తుంది..



మీరు కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధర రావాలంటే కొన్ని ట్రిక్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తే మంచి ధర పొందవచ్చంటున్నారు టెక్ నిపుణులు.

మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది పాతదని, ఇంజిన్ పనిచేయడం లేదని, సమస్యలున్నాయని చెప్పడం తరచుగా వింటుంటాము.

మీడియా నివేదికల ప్రకారం.. దేశంలో సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెట్రో ధరలు నిరంతరం పెరగడమే ఇందుకు కారణం. మీరు కూడా మీ కారును విక్రయించాలనుకుంటే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. తద్వారా మీరు కారుకు మంచి ధరను పొందవచ్చు.

మీ కారును కండీషన్‌గా ఉంచుకుంటే ఎవరికైనా విక్రయించవచ్చు. డీలర్‌కు విక్రయించవచ్చు లేదా డీలర్‌షిప్‌కు తిరిగి ఇవ్వవచ్చు. కారు రూపురేఖలతోనే ఫస్ట్ ఇంప్రెషన్ ఏర్పడింది. కారు రూపాన్ని చూడటం ద్వారా ఒక నమ్మకం ఏర్పడుతుంది. దాని ఆధారంగా అతను దానిని కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటాడు. అందువల్ల మీరు మీ కారు లోపలి, వెలుపలి భాగాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. దీనితో మీరు మీ కారును అమ్మడం ద్వారా మంచి డబ్బు పొందవచ్చు. కారును ఎప్పటికప్పుడు సర్వీస్ చేయాలి. ఇంజన్ ఆయిల్, కూలెంట్ టాప్-అప్, ఫ్యూయల్ ఫిల్టర్‌ని క్రమం తప్పకుండా మార్చాలి. ఇది కారును మంచి స్థితిలో ఉంచుతుంది. ఇది మంచి ధరను పొందే అవకాశాలను పెంచుతుంది.

కొన్నిసార్లు మీరు కారుపై ఉన్న చిన్న పాటి గీతలు మీ కారు ధరను తగ్గించేలా చేస్తాయి. మీరు కారును విక్రయించడానికి వెళ్ళినప్పుడు, గీతలు ధరను మాత్రమే తగ్గిస్తాయి. చిన్న చిన్న డెంట్లను వెంటనే సరిచేయండి.

# అప్పుడు నడుము గిల్లె సీన్ చేయనంది!

**తర్వాత బేబీ చూసి షాకయ్యా.. వైష్ణవి గురించి ఇరుముడి డైరెక్టర్ కామెంట్స్.. ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్ ట్రైలర్ లాంచ్‌లో దర్శకుడు శివ నిర్వాణ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ మూవీ ట్రైలర్ అభినందనలు తెలిపారు. దర్శకుడు ఆదిత్య, నటీనటులు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, సంగీత దర్శకుడు హిషామ్‌ల పనితీరును ప్రత్యేకంగా కొనియాడారు. సినిమా అద్భుతమైన విజువల్స్, సంగీతంతో ప్రేక్షకులని అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.**



బేబీ కాంబో మరోసారి రిపీట్ అవుతున్న సంగతి తెలిసిందే. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న సినిమా ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్. ఈమూవీపై మొదటి నుంచి మంచి ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. తాజాగా ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమం సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ తమ ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు. తొలుత ఆయన ప్రేక్షకులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. వేదికపై ఉన్న యువ దర్శకుల శక్తివంతమైన ఉత్సాహాన్ని, సానుకూల వాతావరణాన్ని ఆయన ప్రశంసించారు. కొత్త చిత్రాలతో వస్తున్న ప్రతిభావంతులైన దర్శకులలో ఆదిత్య ఒకరని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలాగే ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యల సినిమా ట్రైలర్ గురించి మాట్లాడుతూ, "బేబీ" చిత్రం తర్వాత ఇంత త్వరగా ఈ జంట మళ్లీ తెరపైకి రావడం ఊహించలేదని తెలిపారు. "బేబీ" తనను ఎంతగానో ప్రభావితం చేసిన చిత్రమని, ప్రేమకథల్లో అది తనను కదిలించిందని అన్నారు. "బేబీ" తర్వాత మళ్లీ ఇదే కాంబినేషన్‌లో కొత్త చిత్రం ప్రకటన, టీజర్ విడుదలైనప్పుడు, "బేబీ"ని మించి ఏం చేస్తారు, ఏం చెబుతారు అని ఆలోచించానని, అయితే టీజర్ చూసిన తర్వాత దర్శకుడు ఆదిత్యను అభినందించకుండా ఉండలేకపోయానని శివ నిర్వాణ తెలిపారు. ఆదిత్య "బేబీ"తో ఏమాత్రం సంబంధం లేని ఒక సరికొత్త ప్రపంచాన్ని సృష్టించారని, ఇది ఆయనకు దక్కిన మొదటి పెద్ద విజయమని నిర్వాణ అన్నారు.

చిత్రంలోని పాత్రలు, నేపథ్యం, వాతావరణం, సంగీతం, విజువల్స్ అన్నీ విభిన్నంగా ఉన్నాయని ప్రశంసించారు. ఆదిత్యను దర్శకులు నాగేష్ కుకునూర్, ఇంతియాజ్ అలీ వంటి విద్యావంతులు, సున్నితమైన, ఆధునికమైన దర్శకులతో పోల్చారు. ఈ జోనర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. కొత్త చిత్ర విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని, ఆధునిక స్పర్శతో కూడిన రూటెడ్ కథాంశం జెన్-జీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని శివ నిర్వాణ అభిప్రాయపడ్డారు. రిలీజ్ రోజు నుంచి థియేటర్లలో సందడి ఖాయమన్నారు. సంగీత దర్శకుడు హిషామ్ గురించి మాట్లాడుతూ, "సంచారమే" పాట విడుదలైన వెంటనే తాను అతనికి కాల్ చేసి అభినందించానని చెప్పారు. మలయాళం నుంచి వచ్చి గోరటి వెంకన్న వంటి వారి చేత పాడించడం గొప్ప విషయమన్నారు. హిషామ్‌ను "మెలోడీ బ్రహ్మ" మణిశర్మ తర్వాత ఆ స్థానాన్ని ఆక్రమిస్తున్నారని, తెలుగు సినిమాకు అతని సంగీత సహకారం అద్భుతమని కొనియాడారు. ఆనంద్ దేవరకొండతో తనకున్న అనుబంధాన్ని పంచుకుంటూ, విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలతో పాటు దేవరకొండ కుటుంబం అంటే తనకు ప్రత్యేకమైన ఆదరణ ఉంటుందని తెలిపారు. ఆనంద్ "పక్కింటి అబ్బాయి" ఇమేజ్‌ను కలిగి ఉన్నారని,

ఈ ఇమేజ్ పొందడం చాలా కష్టమని అన్నారు. పవన్ కళ్యాణ్ "తొలిప్రేమ"లో, ప్రభాస్ "వర్షం"లో, మహేష్ బాబు "పోకిరి"లో, సిద్ధార్థ్ "బొమ్మరిల్లు"లో చేసిన పాత్రల మాదిరిగానే, ఆనంద్ "మిడిల్ క్లాస్ మెలోడీస్", "బేబీ" చిత్రాలలో చేసిన పాత్రలు కాలాతీతమైనవని, అవి కుటుంబాలలో ఒక బలమైన ముద్రను వేస్తాయని అన్నారు. వైష్ణవి చైతన్య నటిగా ఎంతో ఎదిగారని శివ నిర్వాణ ప్రశంసించారు. "టక్ జగదీష్" చిత్రీకరణ సమయంలో జరిగిన ఒక చిన్న సంఘటనను గుర్తుచేసుకుంటూ, అప్పుడు ఓ సీన్‌లో రౌడీ వచ్చి వైష నడుము గిల్లాలి. కానీ తను వద్దని చెప్పింది. ఆ సన్నివేశంలో వైష్ణవి ఇబ్బంది పడిందని, అయితే "బేబీ"లో ఆమె కన్విక్షన్ చూసి ఆశ్చర్యపోయానని తెలిపారు. "టక్ జగదీష్"లోని చిన్న పాత్ర నుంచి "బేబీ" వరకు, ఇప్పుడు రష్మిక మందన్న వంటి పవర్‌హౌస్ పర్ఫార్మర్‌తో కలిసి తెరను పంచుకునే స్థాయికి వైష్ణవి ఎదిగారని అభినందించారు. దర్శకుడు శివాజీ, "90స్" వంటి వెబ్ సిరీస్‌లను, "లిటిల్ హార్ట్స్" వంటి చిత్రాలను ప్రస్తావిస్తూ, చిత్ర పరిశ్రమకు సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. చివరగా, చిత్ర సాంకేతిక నిపుణులకు, నటీనటులకు, ముఖ్యంగా నాగవంశీ గారికి ఈ చిత్రం ఒక సాలిడ్ బ్లాక్‌బస్టర్ కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.




# ఉపాధ్యాయ పాత్రలతో మెప్పించిన సినిమాలు

**ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా వెండితెరపై గురువులుగా అలరించి, విద్యార్థులకు , సమాజానికి విలువైన పాఠాలు నేర్పిన టాలీవుడ్ కథానాయకుల అద్భుతమైన పాత్రల సమాహారం. ధనుష్ 'సర్' నుండి అక్కినేని నాగేశ్వరరావు 'బడిపంతులు' వరకు, విద్యావ్యవస్థలోని మార్పులను, గురు-శిష్యుల పవిత్రమైన బంధాన్ని చాటిచెప్పిన చిరస్మరణీయ తెలుగు చిత్రాల ప్రత్యేక కథనం.**




ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం. దేశవ్యాప్తంగా విద్యార్థుల కెరీర్‌లను, జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అందించే అవిశ్రాంత కృషిని, మార్గదర్శకత్వాన్ని గౌరవిస్తూ భారతదేశంలో ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేసే కృషిని గౌరవించడానికి ఈ రోజు ప్రత్యేకం. తెలుగు సినిమాలో కూడా గురువుల ప్రాధాన్యతను, వారు సమాజంపై చూపే ప్రభావాన్ని ఎన్నో చిత్రాలు అద్భుతంగా ఆవిష్కరించాయి. అయితే వెండితెరపై ఇప్పటికే ఎన్నో చిత్రాలు ఉపాధ్యాయుల కృషిని తెలియజేస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. అందులో ఇప్పటికీ ఎప్పటికీ తగ్గని క్రేజ్ ఉన్న సినిమాల గురించి ఒకసారి మాట్లాడుకుందాం.

వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన 'సర్' సినిమాలో ధనుష్ 'బాల గంగాధర్ తిలక్' (బాలు) అనే జూనియర్ లెక్చరర్ పాత్రలో జీవించారు. విద్యావ్యవస్థలోని వ్యాపారీకరణను నిరసిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఆయన చేసే పోరాటం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చదువు అనేది కేవలం వ్యాపారం కాదు, ప్రతి ఒక్కరి హక్కు అని ఈ చిత్రం ద్వారా చాటిచెప్పారు.

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'సుందరకాండ' చిత్రంలో వెంకటేష్ లెక్చరర్‌గా కనిపించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు జీవిత పాఠాలను నేర్పించే పాత్రలో ఆయన ఒదిగిపోయారు. ఒక వైపు వినోదాన్ని పంచుతూనే, మరోవైపు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన బాధ్యత, లెక్చరర్ మరియు విద్యార్థి మధ్య ఉండాల్సిన విత్రమైన బంధాన్ని చాలా చక్కగా చిత్రీకరించారు.

దేవా కట్టా దర్శకత్వంలో వచ్చిన 'రిపబ్లిక్' చిత్రంలో ఐఏఎస్ అధికారిగా నటించిన సాయి ధరమ్ తేజ్, అంతకుముందు వ్యవస్థలోని లోపాలను సరిదిద్దే దిశగా ప్రజలకు, యువతకు రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య బాధ్యతలను నేర్పించే ఒక గొప్ప మార్గదర్శకుడిగా కనిపిస్తారు. ఇది సాంప్రదాయ పాఠశాల ఉపాధ్యాయ పాత్ర కాకపోయినప్పటికీ, సమాజానికి విలువైన పాఠాలు నేర్పిన గురువుగా నిలుస్తుంది. వి. వి. వినాయక్ దర్శకత్వం వహించిన 'ఠాగూర్' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి ప్రొఫెసర్ ఠాగూర్ పాత్రలో నటించారు. కళాశాలలో భౌతికశాస్త్రం బోధిస్తూనే, దేశంలో రూపుమాపాల్సిన అవినీతిపై తన విద్యార్థుల సాయంతో పోరాటం సాగిస్తారు. ఉపాధ్యాయుడు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించవచ్చని ఈ పాత్ర ద్వారా నిరూపించారు.

# సీఎస్కే కెప్టెన్ మారనున్నాడా?

**తెరపైకి మరో స్టార్ బ్యాటర్ పేరు!..సీఎస్కే కెప్టెన్సీపై కొత్త చర్చ..సంజూ శాంసన్ పేరు సూచించిన సదగోపన్ రమేశ్.. మూడు సీజన్లుగా సీఎస్కేకు ప్లేఆఫ్స్ దూరం.. 2026లో రుతురాజ్ 337 పరుగులు.. రుతురాజ్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించాలని బద్రీనాథ్ సూచన**

చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) కెప్టెన్సీపై ఆసక్తికర చర్చ మొదలైంది. గత మూడు సీజన్లుగా జట్టు ప్లేఆఫ్స్‌కు చేరకపోవడంతో నాయకత్వంలో మార్పు అవసరమని మాజీ భారత ఓపెనర్ సదగోపన్ రమేశ్ అభిప్రాయపడ్డారు. కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్‌కు బదులుగా సంజూ శాంసన్‌ను ఎంపిక చేయాలని సూచించారు. సంజూ అద్భుతమైన టీమ్ ప్లేయర్ అని ఆయన పేర్కొన్నారు.

గత మూడు ఐపీఎల్ సీజన్లలో సీఎస్కే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. దీనికి తోడు 2026 సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జట్టులో సంజూ శాంసన్ చేరడం కెప్టెన్సీ మార్పుపై ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. "సీఎస్కే కెప్టెన్సీ కోసం పలు అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కనిపిస్తోంది. మార్పు అవసరమా అనే అంశంపైనా ఆలోచిస్తోంది. సంజూ శాంసన్‌ను కెప్టెన్‌గా పరిగణించాలి. అతను అద్భుతమైన టీమ్ ప్లేయర్" అని సదగోపన్ రమేశ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొన్నారు.

ఐపీఎల్‌లో సంజూ శాంసన్ కెప్టెన్‌గా 66 మ్యాచ్‌లకు నాయకత్వం వహించారని, అందులో 33 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించారని రమేశ్ గుర్తుచేశారు.

అంటే అతని విజయాల శాతం 50గా ఉందన్నారు. అతని నాయకత్వంలో రాజస్థాన్ రాయల్స్ ఒకసారి ఫైనల్‌కు చేరడంతో పాటు మరోసారి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిందని తెలిపారు. అయితే సంజూను కెప్టెన్‌గా నియమించినంత మాత్రాన సీఎస్కే సమస్యలన్నీ పరిష్కారం కావని రమేశ్ స్పష్టం చేశారు. జట్టులో ఇంకా చాలా మార్పులు అవసరమని చెప్పారు. మరోవైపు రుతురాజ్ గైక్వాడ్ 2026 ఐపీఎల్‌లో 337 పరుగులు మాత్రమే చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 28గా ఉంది. పవర్‌ప్లేలో బ్యాటింగ్ చేసిన ఆటగాళ్లలో అత్యల్ప స్ట్రైక్‌రేట్ నమోదు చేసిన వారిలో రుతురాజ్ ఉన్నాడు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పిస్తే బ్యాటర్‌గా మరింత స్వేచ్ఛగా ఆడే అవకాశం ఉంటుందని మాజీ భారత క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ కూడా గతంలో అభిప్రాయపడ్డారు. కెప్టెన్సీ నుంచి తప్పించడం రుతురాజ్‌కు, సీఎస్కేకి ప్రయోజనకరమేనని అన్నారు.



# ఆఫ్ఘన్ సిరీస్‌కు బుమ్రా డౌట్!

**ఇంకా క్లియరెన్స్ ఇవ్వని బీసీసీఐ మెడికల్ టీమ్.. బుమ్రాకు బ్యాకప్‌గా యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ ఎంపిక..వారం రోజుల్లో బుమ్రాకు మ్యాచ్ సిమ్యు లేషన్ పరీక్షలు..బుమ్రా వర్క్‌లోడ్ నిర్వహణపై మాజీ క్రికెటర్ బద్రీనాథ్ విమర్శలు**

భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై మరోసారి సందిగ్ధత నెలకొంది. ఈ నెల 13 నుంచి ఆఫ్ఘనిస్థాన్‌తో ప్రారంభం కానున్న మూడు టీ20ల సిరీస్‌కు బుమ్రా ఎంపికైనప్పటికీ, బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ క్లియరెన్స్ లభించలేదు. దీంతో ఈ సిరీస్‌లో బుమ్రా ప్రాతినిధ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో బుమ్రా మోకాలి గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం ఆయన ఆ సమస్య నుంచి కోలుకున్నట్లు తెలుస్తున్నప్పటికీ, మ్యాచ్ ఆడేందుకు అవసరమైన ఫిట్‌నెస్‌పై తుది నివేదిక వెలువడాల్సి ఉంది. ఈ క్రమంలో బుమ్రాతో పాటు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణాలకు వారం రోజుల్లో 'మ్యాచ్ సిమ్యులేషన్' పద్ధతిలో ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో సంతృప్తికరమైన ప్రదర్శన కనబరిస్తేనే, ఈ నెల 10న ఢిల్లీలో జట్టుతో చేరడానికి వారికి అనుమతి లభిస్తుంది. ముందుజాగ్రత్త చర్యగా బుమ్రాకు ప్రత్యామ్నాయంగా యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. ఒకవేళ బుమ్రా ఈ సిరీస్‌కు అందుబాటులో లేని పక్షంలో, ఆయన స్థానంలో ప్రిన్స్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. కాగా, బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలపై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ స్పందించాడు. గతేడాది జనవరి నుంచి బుమ్రా తరచూ గాయాలబారిన పడుతున్నారని, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ విషయంలో కెప్టెన్, కోచ్, సెలెక్టర్లే బాధ్యత వహించాలని విమర్శించాడు.






# వైభవ్ కోసం నా భార్య కూడా దులీప్ ట్రోఫీ చూసింది

## క్రికెట్ దిగ్గజం ఆసక్తికర వ్యాఖ్యలు

**వైభవ్ కోసం దులీప్ ట్రోఫీ చూసిన శ్రీకాంత్ భార్య..వైభవ్ బ్యాటింగ్‌కు పెరుగుతున్న క్రేజ్‌ను ప్రస్తావించిన శ్రీకాంత్..సెమీఫైనల్లో 92 పరుగులు చేసిన వైభవ్..ఏడు సిక్సర్లు, ఏడు ఫోర్లతో చెలరేగిన యువ బ్యాటర్..రెండో ఇన్నింగ్స్‌లో 42 పరుగులు చేసిన వైభవ్**

వైభవ్ సూర్యవంశీ.. ఈ పేరు వినిపిస్తే చాలు క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోతున్నారు. ఐపీఎల్‌లో మొదలైన ఈ క్రేజ్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌కు చేరింది. 15 ఏళ్ల ఈ యువ బ్యాటర్ కోసం దులీప్ ట్రోఫీ మ్యాచ్‌ను కూడా చాలామంది ఆసక్తిగా చూస్తున్నారు. భారత మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించాడు.

తన యూట్యూబ్ షోలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. దులీప్ ట్రోఫీ సెమీఫైనల్‌లో వైభవ్ బ్యాటింగ్ చూసేందుకు తాను, తన భార్య కూర్చున్నామని చెప్పారు.

"వైభవ్‌కు ఉన్న క్రేజ్ ఇది. మనలో చాలామంది అతను బ్యాటింగ్ చేసేటప్పుడు మ్యాచ్ చూశాం. నా భార్య కూడా దులీప్ ట్రోఫీ మ్యాచ్ చూసింది" అని అన్నాడు.

ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్ మధ్య జరిగిన సెమీఫైనల్లో వైభవ్ 81 బంతుల్లో 92 పరుగులు చేశాడు. ఏడు సిక్సర్లు, ఏడు ఫోర్లతో విరుచుకుపడ్డాడు. సెంచరీకి చేరువగా వచ్చి ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో 42 పరుగులు చేశాడు. దీంతో ఈస్ట్ జోన్ 14 ఏళ్ల తర్వాత తొలిసారి దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు చేరింది.

వైభవ్ తరచూ సెంచరీకి చేరువగా వచ్చి ఆగిపోవడంపై శ్రీకాంత్ సరదాగా స్పందించాడు.

"మళ్లీ సెంచరీ మిస్ చేశావు. నాకంటే ఎక్కువగా 90ల్లో ఔటవుతున్నావు" అంటూ చమత్కరించాడు. ఈ సీజన్ ఐపీఎల్‌లో వైభవ్ 93, 97, 96 పరుగులు చేశాడు. ఇప్పుడు దులీప్ ట్రోఫీలో 92 పరుగులు చేశాడు. అతడి దూకుడు బ్యాటింగ్ శైలిని శ్రీకాంత్ ప్రశంసించారు. మీడియం పేసర్లను కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నాడని అన్నాడు. తన ఆటను మరింత మెరుగుపర్చుకుంటే మరో స్థాయికి వెళ్తాడని చెప్పాడు. వైభవ్ కెప్టెన్‌గానూ బాధ్యతలు చేపట్టడంపై శ్రీకాంత్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇషాన్ కిషన్ మైదానం వీడిన సమయంలో అతడు ఈస్ట్ జోన్‌కు నాయకత్వం వహించాడు. "అతడు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు కొంత సందేహించాను. కానీ జట్టు ఫైనల్‌కు చేరింది" అని శ్రీకాంత్ అన్నాడు. వైభవ్‌ను జాగ్రత్తగా తీర్చిదిద్దాలని శ్రీకాంత్ సూచించాడు. "అతడికి సరైన మార్గనిర్దేశం లభిస్తే సూపర్‌స్టార్ అవుతాడు" అని చెప్పాడు. భవిష్యత్తులో టెస్ట్ క్రికెట్‌పై కూడా అభిమానుల్లో ఆసక్తిని పెంచగలడని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. ప్రపంచ క్రికెట్‌కు అతడు గొప్ప ఆస్తిగా మారతాడని పేర్కొన్నాడు.



Printed and Published by **Shaik Mahaboob Basha,** on behalf of Mana Pragathi Publications,Published at , and ,Printed at **Sri Sesha Sai Enterprises,** Printers and Publishers Pvt. Ltd. **Editor : Shaik Mahaboob Basha.** PHONE NO. 08518 -232444